www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఆగస్టు 5, 2026 | సంపుటి - 22 | సంచిక 308 | వెల - 7 | పేజీలు - 12 - 8

Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మరో బాదుడుకు ట్రంప్ సిద్ధం

- హెచ్1బీ, ఎల్1 పిటిషన్ల రెన్యూవల్స్‌పై అదనపు ఫీజు
- అమల్లోకి వస్తే భారతీయులపై మరింత భారం పెరిగే అవకాశం

వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్`1బీ, ఎల్`1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9`11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ`ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.




## సుంకాల నిర్ణయాలపై చిక్కులు

### న్యాయస్థానాల్లో సవాల్ చేసిన యూఎస్‌లోని 25 రాష్ట్రాలు

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి.



ఒప్పందం చేసుకోండి.. లేకపోతే

## లొంగిపోండి

- చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం
- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం
- టెహ్రాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

వాషింగ్టన్,ఆగస్టు4(నినాదం):

ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని ట్రంప్ అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం.

2

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## అగమ్యగోచరంగా ప్రభుత్వాసుపత్రులు

- ప్రత్యేక వైద్య సేవలు అందక ప్రజల ఇక్కట్లు
- కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు.

►►తరువాయి 2లో..

## బీసీ హాస్టల్ విద్యార్థుల మృతి

### జగిత్యాలలో ఉద్రిక్తత

### కుటుంబ సభ్యుల ధర్నా..

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం ):

మల్యాల బీసీ హాస్టల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. జగిత్యాల పట్టణంలోని టీఆర్ నగర్‌లో మృత విద్యార్థుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు మంగళవారం ధర్నాకు దిగారు. తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకోకముందే పోస్టుమార్టం నిర్వహించారని ఆరోపిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

►►వివరాలు 9లో..

విద్యారంగ సమస్యలపై

## దశలవారి పోరాటం

2

- 7న నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసనలు
- 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు
- ఉపాధ్యాయ సంఘాల జెఏసి వెల్లడి

TSUTF Telangana State United Teachers' Federation

## సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం



- బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):

తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చించారు. గత 10`12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

►►తరువాయి 2లో..

ప్రభుత్వ కార్యాలయాలకు

## టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

- సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష
- టీ స్వాన్ నెట్‌వర్క్‌ను నెలలోగా టీ ఫైబర్‌కు బదిలీ చేయాలి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ`ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అం దించాలని అధికారులను ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బా బు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ`ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు.

►►తరువాయి 2లో..






## పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

- అయోధ్య విరాళాలపై ప్రకటన చేయాల్సిందే
- కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తీవ్ర విమర్శలు

2

## కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నినాదం:

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు.



కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా

## మెడికల్ సీట్లు

వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం

ప్రజలకు తెలిసేలా

## రాష్ట్ర సమగ్ర సమాచారం

- వైసీపీ అధికారంలో ఉండగా 10.3 శాతం వృద్ధి
- ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం
- సమాజంలో మార్పు కోసమే పీ4 కార్యక్రమం
- బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం
- కూటమి ప్రభుత్వ సమర్థతకు భోగాపురం నిదర్శనం
- మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు
- పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు
- 23 లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకున్నాం
- ఆర్థికస్థితిపై మరో శ్వేతపత్రం విడుదల చేసిన ఏపీ సిఎం చంద్రబాబు



రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగితేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. పీ4 వల్ల 2.4లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది.

అమరావతి,ఆగస్టు4(నినాదం):

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. .పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి`బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని సీఎం చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టు లు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు.

►►తరువాయి 2లో..

అభ్యంతరకర పోస్టులు పెడితే

## ఫిర్యాదు చేస్తే తప్పా

- డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
- రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

►►తరువాయి 2లో..

ప్రశాంత్ కిశోర్ విజయంతో

## మారనున్న సమీకరణాలు

### బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే



పాట్నా,ఆగస్టు4(నినాదం):

బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్లా అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు.

►►తరువాయి 2లో..



## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

### మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

►►వివరాలు 2లో..

బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## చురుకుగా నైరుతి కదలికలు

2

### ఎల్లో హెచ్చరిక జారీ చేసిన వాతావరణశాఖ

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# కాళోజీ వర్సిటీలో కన్వీనర్ కోటా మెడికల్ సీట్లు

## వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు నేడు అవకాశం

వరంగల్ : తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026`27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్లను తప్పకుండా అప్‌లోడ్ చేయాలి. నమోదు ప్రక్రియ ఒక్కసారి మాత్రమే ఉంటుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌కు మళ్లీ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేస్తారు. అనంతరం వెబ్ ఆప్షన్లు, కౌన్సెలింగ్ షెడ్యూల్, సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చేటప్పుడు కళాశాలల ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది.

# అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేస్తే తప్పా




ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ విడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మ డు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్`2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆరఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.


**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మెర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం. 111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్, చెన్నై-600116, తమిళనాడు

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ( (అనుబంధం-IV) (రూల్-8(1) )**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్యం క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది) (ఇక ముందు **"SMHFC"**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదిన జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు (పేర్లు క్రింద తెలుపడమైనది) అయిన మిమ్మల్ని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనం** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు/ LAN | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | Lan :- 616439511782237 1. షాజహాన్ బేగం కేరాఫ్ షేక్ సబీర్ అలీ, 2. షేక్ సబీర్ అలీ తండ్రి షేక్ రహమత్ అలీ | మహబూబ్‌నగర్, కొత్తచెరువు రోడ్డు, టి.డి. గుట్ట, బ్లాక్ నెం.8, వార్డు నెం.01 వద్దగల 1161.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా విస్తీర్ణం 232.88 చ.గ.లు, ఇం.నెం.1-8-39 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు** : 3.0 అడుగుల సేరి, లేట్ అబ్దుల్ నయీమ్, ఇం.నెం.1-8-37/3 & సలీమ్ ఇల్లు, **పడమర:** కొత్తచెరువు రోడ్డు, **ఉత్తరం** : 3.0 అడుగుల సేరి, పురుషోత్తం ఇల్లు & హమీదాబీ ఇం.నెం.1-8-40, **దక్షిణం:** 3.6 అడుగుల కామన్ సేరి & అంజూమ్ బేగం ఇం.నెం.1-8-39/1. | 18.05.2026 14.05.2026 నాటికి రూ. 30,55,202.61 (రూపాయలు ముప్పై లక్షల యాభై ఐదు వేల రెండు వందల రెండు మరియు పైసలు అరవై ఒకటి మాత్రమే) | 03.08.2026 |

ప్రదేశం: మహబూబ్‌నగర్, తెలంగాణ.
తేది: 03.08.2026

సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


# అగమ్యగోచరంగా ప్రభుత్వాసుపత్రులు

గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో Vఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మ డేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు టీ ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ`స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ’ఇంటింటికీ ఇంటర్నెట’ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్టర్ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణెళి ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# పార్లమెంట్‌లో ముఖం చాటేస్తున్న మోడీ

**న్యూఢిల్లీ,(నినాదం):**

అయోధ్య రామమందిరం విరాళాల చోరీపై సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. అయోధ్య రామ మందిరానికి భక్తులు ఇచ్చిన విరాళాలు దుర్వినియోగమయ్యాయని తెలిపారు. వీటిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంగళవారం ఢిల్లీలో మల్లు రవి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించే వేదిక పార్లమెంట్ అని చెప్పుకొచ్చారు. ఒక్కరోజు కూడా పార్లమెంట్ పని చేయకుండా వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ మోదీ ప్రభుత్వానికి ఒక ఆటస్థలంగా మారిందని ధ్వజమెత్తారు. సభలో ఏ మాత్రం చర్చలేకుండా బిల్లులు ఆమోదించుకుంటున్నారని మల్లు రవి ఆగ్రహించారు. పార్లమెంట్ నడవకపోగా వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు రాజీనామా చేసిన నియోజకవర్గంలో కమలం పార్టీ అభ్యర్థి ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక పోవడంతోనే బీజేపీకి వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. మ డు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఒక చోట మాత్రమే గెలిచిందని మల్లు రవి అన్నారు. బీజేపీ త్వరలో భారీ మ ల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పె`లలెట్ గన్స్ ప్రయోగించారని మండిపడ్డారు. ఈ విషయంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో వివరణ ఇవ్వాలని మల్లు రవి డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది



రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వర రావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

# మరో బాదుడుకు ట్రంప్ సిద్ధం



ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్`1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్`1బీ వీసాదారులు, ఎల్`1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్`1బీ, ఎల్`1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్`1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్`1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది. కాబట్టి ఈ ఫీజు కూడా అమల్లోకి వస్తే భారతీయులపై మరింత భారం పెరిగే అవకాశం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు**

న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ'లో 25 రా ల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది. ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే య ఎస్`మెక్సికో`కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

## లొంగిపోండి..

హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ`మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా వి డియా కథనాలు వెల్లడించాయి.

ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ`మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడుల కంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యుఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు.

# ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మండున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్ది నెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

# తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

**హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):**

బీఆరఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు.

# చురుకుగా నైరుతి కదలికలు

**హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):**

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురసే అవకాశముందని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో నిన్న ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీ మీటర్లు, వికారాబాద్, సంగారెడ్డిలో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం

**హైదరాబాద్,ఆగస్టు4(నినాదం):**

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యూఎస్‌పీసీ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యూఎస్‌పీసీ నిర్ణయించింది. ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, పీఆర్‌సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యూఎస్‌పీసీ పిలుపునిచ్చింది. ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యా రంగానికి 15శాతం నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపునకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యూకేజీకే పరిమితం చేశారని, ప్రీ ప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12 గంటల వరకే నడపాలి. కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4 వరకు ప్రీ ప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12 తర్వాత తమ పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ప్రాథమిక విద్యకు అవరోధంగా ఉన్న జీవో 25ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డీఈవో, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఈవో, అన్ని మండలాలకు ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలని, పీవో 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజీ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యాశాఖ లో బీసీ, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్, ఎయిడెడ్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (అం), పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను ప్రతినెలా రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చావ రవి, ఏ వెంకట్(టీఎస్ యూ), సీహెచ్ అనీల్ కుమార్, ఎన్ తిరుపతి(టీపీటీఎఫ్), ఎం సోమయ్య, టీ లింగారెడ్డి(డీటీఎఫ్), కొమ్ము రమేష్ (బీటీఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ, ఎస్టీ టీఎఫ్), ఎస్ హరికిషన్ (టీటీఏ), బీ కొండయ్య (ఎంఎస్‌టీఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ, ఎస్టీ యూఎస్) పాల్గొన్నారు.

# ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019`24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పని చేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ ర్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంవోయలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సాధించేది ఏవి ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం పదిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూషన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజాగా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయిపోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్రమే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించారు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికారులలో కూడా నైతిక సె ర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్ని ఆటోమెటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొచ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. 2023`24లో ఏపీకి జీరో డెట్ సస్టెనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవడమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని... దీంతో అప్పుపుట్టకపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరోపించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నారు. 86 కేంద్రప్రాయోజిత పథకాలను రివైవ్ చేశామన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని



తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నకిలీ ఎరువుల వ్యాపారంపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

### 872 నకిలీ డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం, 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు, 7 మంది అరెస్టు

### రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి.. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ ఆగస్టు4 (నినాదం)**
నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా చూడడమే జిల్లా యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేస్తూ, మంగళ వారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవలే నకిలీ డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పరిపాలన, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి మండలాల్లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ప్రముఖ ఎరువుల కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు అతికించిన మొత్తం 872 డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి బిజినపల్లి పోలీస్ స్టేషన్ (Cr. No.187/2026), తాడూరు పోలీస్ స్టేషన్ (Cr. No.96/2026), కల్వకుర్తి పోలీస్ స్టేషన్ (Cr. No.263/2026)లలో భారతీయ న్యాయ సంహిత (BNS), ట్రేడ్ మార్క్స్ చట్టం, ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు–1985లోని సంబంధిత నిబంధనల కింద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నకిలీ ఎరువుల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వ్యవహారంలో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరో ఇద్దరిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎరువుల నమూనాలను రాష్ట్ర ఎఫ్‌సీఓ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలకు పంపగా, రసాయన విశ్లేషణలో నత్రజని, భాస్వరం వంటి కీలక పోషక ప్రమాణాల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో వాటిని అధికారికంగా నాన్-స్టాండర్డ్ / నకిలీ ఎరువులుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడించారు.నిందితులపై నిత్యావసర వస్తువుల చట్టం–1955లోని సెక్షన్ 3, 7తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, నిత్యావసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 6A ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను జప్తు చేసే రెవెన్యూ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్ కర్నూలు జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), రైతు సేవా కేంద్రాలు వంటి అధికారిక విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా అధికారిక బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, బిల్లు లేని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని,గుర్తింపు లేని వ్యక్తులు, రిజిస్టర్ కాని వ్యాపారులు లేదా అనధికార రవాణా వాహనాల ద్వారా ఎరువులు విక్రయించినట్లయితే వాటిని కొనుగోలు చేయరాదని రైతులకు హెచ్చరించారు. నకిలీ ఎరువుల విక్రయాలు, అనుమానాస్పద నిల్వలు లేదా అనధికార విక్రేతల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో నకిలీ ఎరువుల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.





### జూరాల ప్రాజెక్టుతో పూర్తిస్థాయిలో

# ఆయకట్టుకు సాగునీరు

### వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలి

### జూరాల ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో ఆగస్టు 4 (నినాదం )**
జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచి ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డీఎస్ పరిధిలోని లింక్ కెనాల్స్ కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకు ఇటీవల జిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వర రావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు

### ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విజయానికి రాజకీయ పార్టీల సహకారం కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ మదన్ మోహన్



**గద్వాల బ్యూరో ఆగస్టు 4 (నినాదం)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,03,859 ఎన్యూమరేషన్ ఫారాల్లో 4,38,852 (87.10 శాతం) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు.మరో 63,488 (12.60 శాతం) యూఈఎఫ్‌లు,1 ,519 (0.30 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మిగిలిన డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గైర్హాజరు, వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి,కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### గట్టు ఎంఆర్ఓ కార్యాలయంలో

## అటెండర్‌తో వెట్టిచాకిరి?



**గద్వాల ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయంలో అటెండర్‌తో వెట్టిచాకిరి చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లతో పాటు ఇతర ఉద్యోగులు ఉపయోగించిన (తిన్న) టిఫిన్ బాక్సులను అటెండర్‌తో కడిగిస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత పనులు చేయించడం, టిఫిన్ బాక్సులు శుభ్రం చేయించడం వంటి పనులు అటెండర్ విధుల్లో భాగం కాదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని, కార్యాలయాల్లో పనుల కేటాయింపు నిబంధనలకు విరుద్ధమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఆరోపణలపై విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయడంతో పాటు, వాస్తవాలు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బస్టాండ్ ను ఆధునికీకరించండి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):**
నిజామాబాద్ బస్టాండ్ ను ఆధునికీకరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యేపైడి రాకేష్ రెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ నూతన బస్ స్టాండ్ స్థలం కేటాయించాలని అనేక సార్లు మంత్రులను కలిసినట్లు గుర్తుచేశారు. అప్పటి వరకు ప్రస్తుత బస్ స్టాండ్ ను సౌకర్యాలను మెరుగుపర్చాలన్నారు. ప్రయాణికుల కోసం విశాలమైన వేచియుండే హాలు ఏర్పాటు చేయాలని, బస్సుల రాకపోకల సమాచారాన్ని అందించే డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సీసీ కెమెరాలను, తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ప్రైవేటు వాహనాలు, ఆటో రిక్షాల కోసం ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు.

# ఆటోనగర్ ఆశలు.. అడియాశలేనా?

### షాపుల కేటాయింపంటూ రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వసూళ్లు

### వక్ఫ్ కాంప్లెక్స్ అధ్యక్షుల తీరుపై ముస్లిం యువత ఆగ్రహం... ఆటోనగర్ పనులే ప్రారంభం కాకపోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన





ఓ పెన్ ల్యాండ్ ఎకరా భూమిలో ఆటోనగర్ షాపులు నిర్మిస్తామన్న భూమి


Waqf Complex, Nagarkurnool
DEPOSIT RECEIPT
Name of the Depositor
Received Amount of Rupees
Rs.


Waqf Complex, Nagarkurnool
DEPOSIT RECEIPT
Name of the Depositor
Received Amount of Rupees
Rs.
SECRETARY
Waqf Complex, Nagarkurnool

ఆటోనగర్ షాపుల కోసం అడ్వాన్స్ డబ్బులు తీసుకున్న రిసీట్లు

**నాగర్‌కర్నూల్ ఆగస్టు 4 (నినాదం)**
ఆటోనగర్‌లో షాపులు కేటాయిస్తామని చెప్పడంతో ఆశలు పెట్టుకున్న ముస్లిం యువతకు నిరాశే మిగిలిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూరు రోడ్డు పక్కన వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఓపెన్ ల్యాండ్ ఒక ఎకరా భూమిలో దాదాపు 100 షాపులు నిర్మాణం చేసి మెకానిక్ టైర్ పంచర్ వెల్డింగ్ టీ స్టాల్ మొదలగు షాపులతో పట్టణ యువత ఉపాధి పొందేలా షాపులు కేటాయిస్తామని ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు డబ్బులు వసూలు చేసి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆ స్థలంలో కంప చెట్లను కూడా తొలగించకపోవడంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.
షాపు వస్తుందన్న ఆశతో డబ్బులు చెల్లించినప్పటికీ.. ఆటోనగర్ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**షాపు వస్తుందని ఆశతో..**
ఆటోనగర్‌లో షాపులు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో పలువురు ముస్లిం యువకులు ఉత్సాహంగా తమకు ఉపాధి లభిస్తుందని, సొంతంగా వ్యాపారం చేసుకునే అవకాశం వస్తుందని యువత ఆశించింది.

**పనులు ఎక్కడ...?**
డబ్బులు చెల్లించి సంవత్సరాలు గడుస్తున్నా ఆటోనగర్ పనులు ప్రారంభం కాకపోవడంతో యువతలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. షాపుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని, ఇప్పటివరకు వసూలు చేసిన డబ్బుల వివరాలను వెల్లడించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**స్పష్టత ఇవ్వాలని డిమాండ్...**
ఆటోనగర్ కోసం వసూలు చేసిన మొత్తానికి రసీదులు, లబ్ధిదారుల జాబితా, షాపుల కేటాయింపు విధానం, పనుల ప్రారంభానికి సంబంధించిన ప్రణాళికను బహిర్గతం చేయాలని యువత కోరుతోంది. తమ ఆశలను నీరుగార్చకుండా వెంటనే ఆటోనగర్ పనులు ప్రారంభించి, షాపుల కేటాయింపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
ఈ ఆరోపణలపై వక్ఫ్ కాంప్లెక్స్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని పట్టణ యువకులు అభిప్రాయపడుతున్నారు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అతిపెద్ద ప్రాపర్టీ వక్ఫ్ కాంప్లెక్స్ అని చెప్పుకోవడానికే తప్ప నిరుద్యోగ యువతకు ఒరిగిందేమీ లేదు ఎంతోమంది ముస్లిం యువకులు మెకానికులు బేకరీలో పనిచేసే వారు వెల్డర్లు హోటల్ వర్కర్స్ ఇలా ఎంతోమంది యువకులు జిల్లా కేంద్రంలో షాపుల అద్దె కట్టలేక ఉపాధి కరువైంది. వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు నాగనూలు రోడ్డులో ఎకరా భూమిలో 100 షాపులతో ఆటోనగర్ నిర్మించి యువతకు ఉపాధి కల్పిస్తామని లోన్లు కూడా ఇస్తామని చేతులెత్తేశారు. సంవత్సరాలు గడుస్తున్న ఆటోనగర్ పనులు అటకెక్కేశాయి. మౌజామ్ ఇమామ్ లకు కూడా వేతనాలు సకాలంలో చెల్లించడం లేదు. ఇప్పటికైనా స్పందించి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలి. **ఖాజా బాబా నాగర్ కర్నూల్**



నాలుగు సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు నాగనూలు రోడ్డు పక్కన ఓపెన్ ల్యాండ్ ఒక ఎకరా భూమిలో 100 షాపులు నిర్మించి నాగర్ కర్నూల్ ముస్లిం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో షాపు కోసం50వేల రూపాయలు అడ్వాన్స్ఇచ్చాను. నాతో పాటు చాలామంది ఇచ్చారు.నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆటోనగర్ పనులు ప్రారంభించకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురవుతుంది. వక్ఫ్ అధ్యక్షులుగా మూడు సంవత్సరాలకు ఒకరు మారుతూ ఉంటారు. తదుపరి వచ్చే అధ్యక్షులు డబ్బులు మాకు ఇచ్చావా అని ప్రశ్నిస్తే ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. ఇలా అధ్యక్షులు వస్తూ పోతూ ఉంటారు వారి కుర్చీ కోసం ఎన్నో హామీలు ఇస్తారు. కానీ మా భవిష్యత్తు ఆ షాపు పైనే ఆధారపడి ఉంది. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చి ఆటోనగర్ షాపులు నిర్మించి నాగర్ కర్నూల్ ముస్లింయువతకు ఉపాధి అవకాశం కల్పించాలి. **గౌస్ పాషా నాగర్ కర్నూల్**

## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో జర్మనీ టెక్నాలజీతో వాటర్ ట్యాంక్ శుభ్రత

### సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



**కల్వకుర్తి ఆగస్టు 4 (నినాదం)**
తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రజిత రాజు నాయక్,ఉప సర్పంచ్ ,మరియు వార్డు సభ్యులు సర్పంచ్ మూడవత్ అగ్గిరామ్, వార్డు సభ్యులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న కలెక్టర్







**నాగర్ కర్నూల్ ఆగస్టు 4 (నినాదం)**
నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా మరింత పురోగతి సాధించాలని స్వామివారిని జిల్లా కలెక్టర్ ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య, శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ పురాతన వైభవం, భక్తుల విశ్వాసం, నిత్య పూజా కార్యక్రమాలు, వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ దేవాలయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, స్వామివారి దర్శనంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారని తెలిపారు. వేద పండితులు వేదాశీర్వచనాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆలయ విశిష్టతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కావూరిహిల్స్ శ్రీచైతన్య ఆధ్వర్యంలో
# ఘనంగా 'రోర్ 2కె26' వేడుకలు






| 38 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005016467**<br>1. బబిత లేడీస్ టైలరింగ్ ప్రతినిధిగా ముచ్చర్ల బబిత<br>2. ముచ్చర్ల బబిత భర్త ముచ్చర్ల చంద్ర శేఖర్<br>3. ముచ్చర్ల చంద్ర శేఖర్ తండ్రి ముచ్చర్ల పెంటయ్య<br>క్ర.సం. 1 చిరునామా: ఇంటి నెం. 3-223, మల్లాపూర్, మేడిబౌలి, బాలాపూర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500005. **క్ర.సం. 2 & 3 కొరకు చిరునామా:** ఇంటి నెం. 3-223, మల్లాపూర్, ప్రభుత్వ పాఠశాల దగ్గర, మేడిబౌలి, బాలాపూర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500005. | **25.06.2026**<br>**24.06.2026 నాటికి రూ. 8,13,359.00**<br>(రూపాయలు ఎనిమిది లక్షల పదమూడు వేల మూడు వందల యాభై తొమ్మిది మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, మల్లాపూర్ గ్రా॥ వద్ద 60 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 50.16 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎ.సిసి రూఫ్‌తో మొత్తం 300 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 3-223 (పిటిఐఎన్ నెం. 1177005390) యావదాస్తి.<br>సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **తూర్పు:** ఇంటి నెం. 3-224, **దక్షిణం:** 25'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 3-222. |
| 39 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005012741**<br>1. శ్రీ రామ గార్మెంట్స్ ప్రతినిధిగా ఎం విజయ్<br>2. ఎం విజయ్<br>3. ఎరుగు ప్రశాంతి భర్త కుమ్మరి రాములు<br>క్ర.సం. 1 చిరునామా: 265/2, రెండవ అంతస్తు, పబ్లిక్ సెక్టార్ కాలనీ, న్యూ బోయిన్‌పల్లి, బాలానగర్, కె వి రంగారెడ్డి, తెలంగాణ 501401. **క్ర.సం. 2 చిరునామా:** 11-1-92, సరూర్‌నగర్, కె వి రంగారెడ్డి ఎదురుగా, తెలంగాణ, 500035. **క్ర.సం. 3 చిరునామా:** 2-39, అన్నారం విట్యాల్, ఫరూఖ్ నగర్, నేరా జి.పి. కార్యాలయం, మహబూబ్‌నగర్, తెలంగాణ-509202. | **27.06.2026**<br>**27.06.2026 నాటికి రూ. 75,28,558.83**<br>(రూపాయలు డెబ్బై ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఎనిమిది మరియు పైసలు ఎనభై మూడు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.09.2024** | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ మం॥, ఉప్పల్ గ్రా॥, స్వరూప్‌నగర్, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 2 వద్ద సర్వే నెం. 61లో 113.00 చ॥గ॥లు లేదా 96.46 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 34బి/1 భాగముపై ఎసిసిలోని 722 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 2-4-128/1/16/బి/1 (పిటిఐఎన్ నెం. 1020223936) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 34 బి/1 భాగం పై ఉన్న ఇంటి నెం. 4-11/28/6ఎ భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 34బి/2, **పడమర:** ఇంటి నెం. 4-116/28/6ఎ భాగం. |
| 40 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005013947**<br>1. గంగా ఎలక్ట్రికల్స్, ప్రతినిధిగా లేట్ జవ్వాజి శ్రీనివాస్ మరణించిన (తెలిసిన/తెలియని చట్టపరమైన వారసుల ద్వారా)<br>2. జవ్వాజి శ్రీనివాస్ (మరణించారు), తండ్రి జవ్వాజి సత్తయ్య (తెలిసిన/తెలియని చట్టపరమైన వారసుల ద్వారా)<br>3. జవ్వాజి జ్యోతి, భర్త లేట్ జవ్వాజి శ్రీనివాస్<br>4. జవ్వాజి సత్తయ్య, మరణించిన వ్యక్తి తండ్రి<br>క్ర.సం.1 చిరునామా: ఇంటి నెం. 16-11-740/3/4, 2వ అంతస్తు, ప్రగతి మహిళా డిగ్రీ కళాశాల ఎదురుగా, దిల్‌సుఖ్‌నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500060. **క్ర.సం. 1 & 4 చిరునామా:** ఇంటి నెం. 19-4బిఎ 0002, అనిజ్ రెడ్డి నగర్ కాలనీ, గణేష్ ఆలయం దగ్గర, బాల్లాపూర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500005. **క్ర.సం. 2 & 3 చిరునామా:** 16-2-752/21/14/1, త్రివేణి నగర్, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, పి.టి. కాలనీ, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500060. | **29.06.2026**<br>**29.06.2026 నాటికి రూ. 1,35,28,467.00**<br>(రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఏడు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.01.2025** | రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ (ఇంతకుముందు బాలాపూర్ గ్రామపంచాయతీ క్రింద), బాలాపూర్ రెవెనూయ మం॥ (ఇంతకుముందు సరూర్‌నగర్ రెవెన్యూ మం॥), బాలాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 348 మరియు 349లలో 300 చ॥గ॥లు దానికి సమానమైన 250.83 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమితో ప్లాట్ నెంలు. 20 మరియు 20ఎ లపై ఉన్న ఆర్‌సిసి రూఫ్‌లోని 891 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటినెం. 4-122 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** సర్వే నెంలు. 348 మరియు 349లోని పొరుగువారి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 21, **తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెంలు. 29 మరియు 30. |
| 41 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDMSME000003521**<br>1. లేట్ సబావత్ రమేష్ తండ్రి: సబావత్ వెంకటయ్య (తెలిసిన/తెలియని చట్టపరమైన వారసుల ద్వారా)<br>2. సబావత్ శాంత, భర్త లేట్ సబావత్ రమేష్<br>క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 12-312ఎ, ప్లాట్ నెం. 60 (అసెస్‌మెంట్ నెం. 2007), సర్వే నెం. 7, 1. పి నెం. 156/2015/హెచ్‌ఆర్‌ఓ/హెచ్1, కడ్తాల్, ఆమంగల్, రంగారెడ్డి, తెలంగాణ--509358. | **29.06.2026**<br>**06.06.2026 నాటికి రూ. 67,86,989.00**<br>(రూపాయలు అరవై ఏడు లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**04.04.2025** | తెలంగాణ రాష్ట్రం, కడ్తల్ గ్రామపంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, కడ్తల్ గ్రా॥ మరియు మం॥ వద్ద 1 పి నెం. 156/2015/Hro/H1, సర్వే నెం. 7లో 111.00 చ॥గ॥లు లేదా 92.80 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 60 పై ఉన్న ఎసిసి రూఫ్‌తో 150.33 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 12-312ఎ భాగము (అసెస్‌మెంట్ నెం. 2007) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 39, **దక్షిణం:** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇంటి నెం. 12-312/ఎ లోని భాగం, **పడమర:** 33'-0" వెడల్పు రోడ్డు |
| 42 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDMSME000012192**<br>1. శ్రీ సాయి ఫార్మసీ, ప్రతినిధిగా శ్వేత<br>2. గుగులోత్ శ్వేత భర్త గుగులోత్ ప్రకాష్<br>3. గుగులోత్ ప్రకాష్ తండ్రి గుగులోత్ బావుసింగ్ నాయక్<br>క్ర.సం. 1 చిరునామా: 3-75/7, గ్రౌండ్ ఫ్లోర్, నారపల్లి, ఘట్‌కేసర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ-500088. **క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా:** ప్లాట్ నెం. 122, లక్ష్మీ నగర్, ఘట్‌కేసర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ -50008 | **26.06.2026**<br>**26.06.2026 నాటికి రూ. 39,73,253.56**<br>(రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల యాభై మూడు మరియు పైసలు యాభై ఆరు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**04.04.2026** | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, కర్రేముల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 747 & 750 లలో 200.0 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 122 (జి+1) పై (ఆర్‌సిసి నిర్మాణంతో 1216.12 చ॥అ॥ల (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా & 1216.12 చ॥అ॥ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగి, మొత్తం 2432.24 చ॥అ॥ల విస్తీర్ణం) సగం పూర్తైన గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): **తూర్పు:** ప్లాట్ నెం. 123, **పడమర:** ప్లాట్ నెం. 121, **ఉత్తరం:** 30 వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 137. |
| 43 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005003302**<br>1. పాండురంగ ట్రేడర్స్ ప్రతినిధిగా జి. పండరి<br>2. జి. పండరి, తండ్రి గొండ సాయికొండ<br>3. గోందాస్ చన్నమ్మ, భర్త గొండ పండరి<br>4. గోందాస్ పూజ, భర్త గొండ పండరి<br>క్ర.సం. 1 కొరకు చిరునామా: ప్లాట్ నెం. 38, రిలయన్స్ కాలనీ, జల్‌పల్లి, సరూర్‌నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500005. **క్ర.సం. 2, 3 & 4 ల కొరకు చిరునామా:** 18-4-515/2, కాల్వగడ్డ, అలియాబాద్, చార్మినార్, ఫలక్‌నుమా, హైదరాబాద్-500053. | **26.06.2026**<br>**22.06.2026 నాటికి రూ. 18,87,951.42**<br>(రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఒక్కటి మరియు పైసలు నలభై రెండు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**05.05.2026** | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట్, జల్‌పల్లి మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, జల్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 58లో 100.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 38 తూర్పు భాగము గల ఖాళీ భూమి యావదాస్తి.<br>చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 37, **దక్షిణం:** ప్లాట్ నెం. 43, **పడమర:** ప్లాట్ నెం. 38 పడమటి భాగం. |
| 44 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005011734 & USFBHYDLOAN000005014328**<br>1. సామ్‌టెల్ టెక్నాలజీస్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ చదలవాడ జనస్ బాబు<br>2. ప్రవిత టెక్నికల్ సర్వీస్, సామ్‌టెల్ టెక్నాలజీ వారి అనుబంధ సంస్థ<br>3. సరెడ్ల ప్రవిత తండ్రి/భర్త సరెడ్ల ప్రవీణ్ కుమార్<br>4. చదలవాడ జానాస్ బాబు తండ్రి/భర్త శామ్యూల్ చదలవాడ<br>క్ర.సం. 1 చిరునామా: ఇంటి నెం. 6-1-280/3/బి, గ్రౌండ్ ఫ్లోర్, కృష్ణ ప్రైడ్, పద్మారావు నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500001. **క్ర.సం. 2 చిరునామా:** ఇంటి నెం. 1-1-10/2, ఫ్లాట్ నెం. జి2, శ్రీ ఎం. వైష్ణవి అపార్ట్‌మెంట్, సిటిఓ కాలనీ, కొత్తపేట్, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500036. **క్ర.సం. 3 & 4 చిరునామా:** ఇంటి నెం. 6-1-106 మరియు 107, ఫ్లాట్ నెం. 3, సిలాంబావి అపార్ట్‌మెంట్, పద్మారావు నగర్, సికింద్రాబాద్, హిమయత్‌నగర్, పద్మారావు పార్క్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ -500025. | **18.06.2026**<br>**17.06.2026 నాటికి రూ. 2,93,71,995.19**<br>(రూపాయలు రెండు కోట్ల తొంభై మూడు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**05.05.2026** | **తనఖా ఆస్తి -1:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మం॥ పరిధిలోని నేరేడ్‌మెట్, కాకతీయ నగర్ వద్ద సర్వే నెంలు. 281, 281/1(సి), 287 & 288/1 లలో 300.00 చ॥గ॥లలో 255.00 చ॥గ॥లు లేదా 213.18 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 368 (భాగము)పై ఆర్‌సిసి 1060 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో నెం. 29-1433/4/5 (పిటిఐఎన్ 1170704504) గల నివాస గృహము స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 393లోని పొరుగువారి ఇల్లు, **తూర్పు:** ప్లాట్ నెం. 368 (భాగం)లోని పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 363లోని పొరుగువారి ఇల్లు, **పడమర:** ప్లాట్ నెం. 369లోని పొరుగువారి ఇల్లు.<br>**తనఖా ఆస్తి -2:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, కొత్తపేట గ్రా॥లోని కమర్షియల్ ట్యాక్స్ కాలనీ వద్ద బ్లాక్ నెం. 01, వార్డు నెం. 01లోని సర్వే నెంలు. 136, 137, 139 నుండి 142లలోని ప్లాట్ నెం. 69, ఇంటి నెం. 1-1-10/2లో 303 చ॥గ॥లలో 28 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 23.41 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 650 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ కలుపుకొని) "శ్రీ మా వైష్ణవి రెసిడెన్సీ"లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నివాస ఫ్లాట్ నెం. జి-2 గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** పొరుగువారి భూమి, **దక్షిణం:** పొరుగువారి భూమి, **పడమర:** ప్లాట్ నెం. 70. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ స్థలం, **తూర్పు:** దారి, **దక్షిణం:** ఫ్లాట్ నెం. జి-3, **పడమర:** ఖాళీ స్థలం.<br>**తనఖా ఆస్తి -3:** యాదాద్రి-భువనగిరి జిల్లా, రామన్నపేట మం॥, యెల్లంకి గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 280 చ॥గ॥లు లేదా 234.08 చ॥మీ॥లు కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 5/ఎ, 5/ఎ, 5/ఎ గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** గోదుమల సంగప్ప భూమి, **దక్షిణం:** గోదుమల సంగప్ప భూమి, **పడమర:** మిర్యాల జగన్నాధం ప్లాట్.<br>**తనఖా ఆస్తి -4:** సికింద్రాబాద్, పద్మారావ్ నగర్ వద్ద నెం. 6-1-106 మరియు 107 గల ఆవరణములపై నిర్మించబడిన మొత్తం 2300 చ॥గ॥లో 1010 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) మరియు దానికి సంబంధించిన 35 చ॥గ॥లె లేదా 29.26 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో స్టిల్ట్‌లో కార్ పార్కింగ్ ఏరియాతోపాటు 182 చ॥అ॥ల దామాషా కామన్ ఏరియా, 828 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, మొత్తం 1010 చ॥అ॥లుతోపాటు గల పాటు "సాంభవి అపార్ట్‌మెంట్స్"లోని (అసెస్డ్ ఎంసిహెచ్ నెం. 6-1-106 & 107/బి-4) (పిటిఐఎన్ నెం. 1180610433) 4వ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం. బి-4 గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ఫ్లాట్ నెం. ఇ-4 నాల్గవ అంతస్తు, **తూర్పు:** ఫ్లాట్ నెం. ఎ-4 నాల్గవ అంతస్తు), **దక్షిణం:** ఖాళీ ప్రదేశం/శేషగిరి అపార్ట్‌మెంట్స్, **పడమర:** ఫ్లాట్ నెం. సి-4 నాల్గవ అంతస్తు.<br>మొత్తం కాంప్లెక్స్ సరిహద్దులు: **ఉత్తరం:** బిఎస్‌ఎన్‌ఎల్ (టెలికాం శాఖ)కు చెందిన ప్రాంగణం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం మరియు పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** శేషగిరి అపార్ట్‌మెంట్స్, **పడమర:** 60' మెయిన్ రోడ్డు. |
| 45 | రుణ ఖాతా నెం(లు).<br>**CFSLHYDLOAN000005001519 & USFBHYDLOAN000005004678**<br>1. సాయి భవాని ఫ్యాన్సీ బ్యాంగిల్స్ షాప్ ప్రతినిధిగా తుమ్మ భార్గవి<br>2. భార్గవి తుమ్మ, భర్త తుమ్మ చిన్ని కృష్ణ<br>3. టి. చిన్ని కృష్ణ, తండ్రి తుమ్మ మల్లేష్<br>4. ఓం గణేష్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ ప్రతినిధిగా టి. సంతోష్ కుమార్<br>5. టి. సంతోష్ కుమార్, తండ్రి తుమ్మ మల్లేష్<br>6. ప్రభావతి తుమ్మ భర్త తుమ్మ మల్లేష్<br>క్ర.సం. 1 చిరునామా: ఇంటి నెం. 42-172, అంజయ్య నగర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500037. **క్ర.సం. 2, 3 ల కొరకు చిరునామా:** ఇంటి నెం. 02-124/1052, శుభం రెసిడెన్సీ, గాజులరామారం, కుత్బుల్లాపూర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హెట్రో మెడికల్ షాప్, హైదరాబాద్, తెలంగాణ-500037. **క్ర.సం. 4 చిరునామా:** ఇంటి నెం. 4-34-98, వెంకటేశ్వర నగర్, జగద్గిరిగుట్ట, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500037. **క్ర.సం. 5 & 6 ల కొరకు చిరునామా:** ఇంటి నెం. 4-34-98/1, వెంకటేశ్వర నగర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, రంగారెడ్డి, తిరుమల వైన్స్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500037. | **29.06.2026**<br>**29.06.2026 నాటికి రూ. 34,28,134.40**<br>(రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట ముప్పై నాలుగు మరియు పైసలు నలభై మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, జిహెచ్‌ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ గ్రా॥లోని అంజయ్య నగర్ వద్ద సర్వే నెం. 348/1లో 212.0 చ॥గ॥లలో 106.0 చ॥గ॥లు లేదా 88.61 చ॥మీ॥ల విస్తీర్ణముతో కూల్చివేసిన ఇంటి నెం. 42-172 (పడమటి వైపు పోర్షన్) యావదాస్తి.<br>సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 42-174, **తూర్పు:** కూల్చివేయబడిన ఇంటి నెం. 42-172లో భాగం, **దక్షిణం:** 60 (అడుగుల) వెడల్పు రోడ్డు, **పడమర:** 15 (అడుగుల) వెడల్పు రోడ్డు.<br>**షెడ్యూల్ 3 తనఖా ఆస్తి -2:**<br>తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, జిహెచ్‌ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ గ్రా॥లోని అంజయ్య నగర్ వద్ద సర్వే నెం. 348/1లో 212.0 చ॥గ॥లలో 106.0 చ॥గ॥లు లేదా 88.61 చ॥మీ॥ల విస్తీర్ణముతో కూల్చివేసిన ఇంటి నెం. 42-172 (తూర్పు వైపు పోర్షన్) యావదాస్తి.<br>సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 42-174, **తూర్పు:** ఇంటి నెం. 42-173, **దక్షిణం:** 60 వెడల్పు రోడ్డు, **పడమర:** కూల్చివేసిన ఇంటి నెం. 42-172 భాగము. |
| 46 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDMSME000013424**<br>1. రాజు కుమార్ ట్రేడర్స్ ప్రతినిధిగా జానంపేట రాజు కుమార్<br>2. జానంపేట రాజు కుమార్ తండ్రి జానంపేట రవీందర్<br>3. గోవు సుధ భర్త గోవు వెంకటేష్<br>క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: 8-7-16/128, ఆదర్శ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, రంగారెడ్డి, తెలంగాణ-500077. | **29.06.2026**<br>**29.06.2026 నాటికి రూ. 11,07,762.92**<br>(రూపాయలు పదకొండు లక్షల ఏడు వేల ఏడు వందల అరవై రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి గ్రా॥ వద్ద 80.00 చ॥గ॥లు దానికి సమానమైన 66.88 చ॥మీ॥ల విస్తీర్ణముతో 72.00 చ॥అ॥ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియాతో మున్సిపల్ నెం. 8-7-16/128 (పిటిఐ నెం. 1060802171) గల గృహము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 8-7-16/127, **తూర్పు:** 15'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇంటి నెం. 8-7-16/192, **పడమర:** ఇంటి నెం. 8-7-16/129. |
| 47 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDMSME000012630**<br>1. అగిరిశెట్టి బాలయ్య తండ్రి/భర్త నారాయణ అగిరిశెట్టి<br>2. అగిరిశెట్టి సునీత తండ్రి/భర్త దశరథ కాసుల<br>3. అగిరిశెట్టి సుజాత తండ్రి/భర్త సత్యనారాయణ కానుగుల్ల<br>క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇంటి నెం. 5-24, కందుకూరు మండలం, దేవాలయం దగ్గర, మన్యగూడ, నెద్నూర్, రంగారెడ్డి, తెలంగాణ - 501359. | **30.06.2026**<br>**30.06.2026 నాటికి రూ. 54,56,332/-**<br>(రూపాయలు యాభై నాలుగు లక్షల యాభై ఆరు వేల మూడు వందల ముప్పై రెండు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**05.05.2026** | రంగారెడ్డి జిల్లా, ఎస్‌ఆర్‌ఓ మహేశ్వరం వద్ద నమోదైన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3859/2025 ప్రకారం రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, దాసర్లపల్లి రెవెన్యూ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 270/111/1లో 4840.007 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** జి. నాగిరెడ్డి భూమి, **తూర్పు:** 30' అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఎ. బాలయ్య భూమి, **పడమర:** నెదునూరు రెవెన్యూ సరిహద్దు. |
| 48 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005008373, USFBHYDLOAN000005011445 & USFBHYDMSME000001965**<br>1. ప్రణయ్ డైరీ ఫామ్ మిల్క్ సెంటర్ ప్రతినిధిగా కట్టా అంజయ్య<br>2. కట్టా అంజయ్య, తండ్రి కట్టా అంతయ్య<br>3. కట్ట పూజ, భర్త కట్టా అంజయ్య<br>4. ఎలిమినేటి హంసమ్మ, భర్త ఎలిమినేటి అబ్బయ్య<br>క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: 9-157, నల్లచెరువు, మాడ్గుల్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, మహబూబ్ నగర్, తెలంగాణ-509321, **క్ర.సం. 4 చిరునామా:** 4-45, యాచారం, రంగారెడ్డి, మెయిన్ రోడ్, తెలంగాణ- 501509. | **30.06.2026**<br>**30.06.2026 నాటికి రూ. 29,25,965.21**<br>(రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల తొమ్మిది వందల అరవై ఐదు మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | **తనఖా ఆస్తి-1:** తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఎస్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ అధికార పరిధి క్రింద నల్లచెరువు గ్రామ పంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, మాడ్గుల్ మం॥, ఐర్విన్ గ్రా॥, నల్లచెరువు హామ్లేట్ వద్ద ఏరియా విస్తీర్ణము: 88 చ॥గ॥లు దానికి సమానమైన 73.57 చ॥మీ॥లలో ఆర్‌సిసితో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 300 చ॥అ॥లు కలిగిన నివాస ఇంటి నెం. 9-157 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** రసిక మల్లయ్య ఇల్లు, **తూర్పు:** కట్టా బీసయ్య మరియు కట్టా వెంకటయ్య ఇల్లు, **దక్షిణం:** 3'-0" వెడల్పు సందు మరియు కట్టా జంగయ్య ఇల్లు, **పడమర:** 15'-0" వెడల్పు రోడ్డు.<br>**షెడ్యూల్ 2 తనఖా ఆస్తి-2:** తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఎస్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ అధికార పరిధి క్రింద యాచారం గ్రామ పంచాయతీ క్రింద, రంగారెడ్డి జిల్లా, యాచారం మం॥, యాచారం గ్రా॥ వద్ద ఏరియా విస్తీర్ణము: 120 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 100.33 చ॥మీ॥లలో ఎసిసితో ప్లింత్ ఏరియా: 528 చ॥అ॥లు కలిగిన నెం. 4-45 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** కొత్త ముత్యాలు ఇల్లు, **తూర్పు:** 5'-0" వైడ్ లేన్ & కొత్త అబ్బయ్య ఇల్లు, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్, **పడమర:** 5'-0" వైడ్ లేన్ & తోట కిష్టయ్య ఇల్లు. |
| 49 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005016061**<br>1. శ్రీ మల్లికార్జున సెంటరింగ్ వర్క్స్ ప్రతినిధిగా పుల్కంటి నర్సింలు<br>2. పులకంటి నర్సింలు తండ్రి సత్తయ్య పులకంటి<br>3. పులకంటి లక్ష్మి భర్త పులకంటి నర్సింలు<br>క్ర.సం. 1, 2 & 3 కొరకు చిరునామా: ఇంటి నెం. 2-90, అచ్చంపేట్, నర్సాపూర్, మెదక్, తెలంగాణ-502313. | **30.06.2026**<br>**30.06.2026 నాటికి రూ. 10,19,887.14**<br>(రూపాయలు పది లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై ఏడు మరియు పైసలు పధ్నాలుగు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నర్సాపూర్, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, నర్సాపూర్ మం॥, అచ్చంపేట గ్రా॥ వద్ద 209.99 చ॥గ॥ల విస్తీర్ణములో 590.20 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో నెం. 2-92 (పిటిఐఎన్ నెం. 328124600306) గల నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు రోడ్డు, **తూర్పు:** పి. సుశీల ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** పి. నర్సయ్యా ఇల్లు, **పడమర:** పి. సుశీల, బాగయ్య & నర్సయ్య ఖాళీ ప్రదేశం. |
| 50 | రుణ ఖాతా నెం(లు).<br>**USFBHYDLOAN000005008489**<br>1. శ్రీను బిల్డింగ్ మెటీరియల్ సప్లై ప్రతినిధిగా డి శ్రీను<br>2. డి. శ్రీను, తండ్రి దండుగుల లక్ష్మయ్య<br>3. దండుగుల రేణుక, భర్త దండుగుల శ్రీను<br>క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 8-3-228/678/1009/500, శివమ్మ పాపిరెడ్డి హిల్స్, ఎన్‌ఎస్‌బి నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045. | **30.06.2026**<br>**30.06.2026 నాటికి రూ. 9,69,507.00**<br>(రూపాయలు తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఏడు మాత్రమే)<br>ఎన్‌పిఏ తేది:<br>**02.06.2026** | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యూసుఫ్‌గూడ, శివమ్మ పాపిరెడ్డి హిల్స్, ఎన్‌ఎస్‌బి నగర్ వద్ద 65.00 చ॥గ॥లు లేదా 54.34 చ॥మీ॥ల విస్తీర్ణముతో మున్సిపల్ నెం. 8-3-228/678/1009/500, (పిటిఐఎన్ నెం. 1190893814) గల గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 8-3-228/678/1009/637ఎ, **తూర్పు:** 5 అడుగుల లేన్, **దక్షిణం:** 8-3-228/678/1009/500 బి, **పడమర:** 8-3-228/678/1009/500 బి. |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) తమ యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **USFBL** కంపెనీ వద్ద తనఖా పెట్టి రుణము పొందియున్నారని గమనించగలరు. రుణగ్రహీత(లు) నిర్ణీత సమయములో బకాయి మొత్తం తిరిగి చెల్లించడములో విఫలమైనచో **USFBL** తమకు రావలసిన రుణ బకాయి మొత్తమును వసూలు చేసుకొనటానికి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారాలను ఉపయోగించుకొని తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తులను స్వాధీనము చేసుకొనడానికే పరిమితం కాకుండా అట్టి ఆస్తులను అమ్మడం ద్వారా బదిలీ చేయడానికి లేదా చట్టములోని ఏ ఇతర మార్గాన్నైన అనుసరించడానికి అధికారం కలిగి ఉంటుంది. అంతేకాకుండా సదరు ఆస్తి అమ్మడానికి లేదా బదిలీకి ముందే సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ మరియు/లేదా సీలు** చేయుటకు **USFBL** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ **USFBL** వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు **USFBLకు** హక్కు కలదు. ఈ పరిష్కారం ఏదేని ఇతర చట్టం క్రింద **USFBLకి** లభించు అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **USFBL** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో దేనినైన డిస్పోజింగ్ చేయుట, సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిషేధించబడినారు/నిరోధించబడినారు. పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని పొందవచ్చును.

**ప్రదేశం: తెలంగాణ**
**తేది: 05.08.2026**

సం/-
అధీకృత అధికారి,
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లి బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి






**యాదాద్రి భువనగిరి ఆగస్టు 4 (నినాదం) :** అంగన్వాడీ కేంద్రాని కి వచ్చే తల్లి బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రం-3, రాయగిరి అంగన్వాడీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాల సంఖ్య ఎంత అని , వారం దరూ ప్రతిరోజూ కేంద్రానికి హాజరవుతున్నారా లేదా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు ను ఏ విధంగా నమోదు చేస్తున్నారని , అటెండెన్స్ నిర్వహణ ను పరిశీలించారు. చిన్నారులకు ప్రతిరోజూ ఏ విధమైన పోషకాహారం ఇస్తున్నారని, చదువు ఆటల ఏ విధంగా నేర్పిస్తున్నారని అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రుల తో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం చిన్నారులకు రంగులు, బొమ్మలు చూపించి వాటి పేర్లు చెప్పించాలని ప్రోత్సహిస్తూ వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని , పాలు, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాలు తగినంతగా సరఫరా అవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీలతో కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత శాతం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుం టున్నారని గర్భిణీ స్త్రీ ని కలెక్టర్ తెలుసుకున్నారు. స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, జిల్లా జనరల్ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్ల తో మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలుగా వారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు సంబంధించిన అన్ని ఫారాలను అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి సేకరించాలని సూచించారు. ఇంకా మిగిలి ఉన్న వారి నుండి కూడా ఫారాలు సేకరించి, పూర్తిగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిచూసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్, యం పి డి ఓ నవీన్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాల చోరీల నివారణకు
# ముందు జాగ్రత్తలు అనివార్యం




### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్

**హన్మకొండ,ఆగస్టు4, (నినాదం):** వాహనాలు చోరీలకు గురికాకుండా ఉండేందుకు వాహన యజమానులు అప్రమంతంగా ఉండాలని వరంగల్ కమీషనర్ ఎన్. శ్వేత ఐ పీ ఎస్ మంగళ వారం ఒక ప్రకటనలో వివరిం చారు. వాహనాన్ని ఎల్లప్పుడూ స్టీరింగ్ లాక్, హ్యాండిల్ లాక్, అవసరమైతే డిస్క్ లాక్, చైన్ లాక్ వేసి పార్కింగ్ చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనాలను సీసీ కెమెరాల వెలుతురు ఉండే ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలన్నారు. వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ పరికరం లేదా యాంటీ-థెఫ్ట్ అలారం లాంటివి అమర్చుకోవాలన్నారు. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్ సీ ), ఇన్సూరెన్స్, ఇంజిన్ నంబర్, ఛాసిస్ నంబర్ వంటి వివరాలను భద్రంగా ఉంచుకోవాలన్నారు. అనుమానాస్పదంగా వాహనాల చుట్టూ తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్-100, 112 కు సమా చారం ఇవ్వాలని తెలిపారు. వాహనం చోరీకి గురైనట్లు తెలిసిన వెంటనే ఆలస్యం చేయ కుండా సమీప పోలీస్ స్టేషన్లో తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ వాహనాలను కొనుగోలు చేసే ముందు వాహనం పత్రాలు, యాజమాన్య వివరాలతో పాటు పోలీసు రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.

# నేరాలకు దూరంగా ఉండాలి

### చట్టాన్ని గౌరవించి ప్రశాంత జీవనం సాగించాలి
### మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ జి.రవి



**మిర్యాలగూడ, ఆగస్టు 4(నినాదం ):** నేరాలకు దూరంగా ఉండండి చట్టాన్ని గౌరవించి ప్రశాంత జీవితాన్ని గడపండి అని మిర్యాలగూడ ఇంచార్ డీఎస్పీ జి రవి అన్నారు. మంగళవారం. స్థానిక రూరల్ మాట్లాడుతూ, రౌడీయిజం, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నిర్బంధ చర్యలు కూడా అమలు చేస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు నివాసం మార్చినా లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లినా సంబంధిత పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసుల పిలుపు మేరకు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని, కోర్టు విధించిన బెయిల్ షరతులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం, బాధితులు లేదా సాక్షులను బెదిరించడం, గొడవలు సృష్టించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపర మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలితే రౌడీ షీట్ కొనసాగించడంతో పాటు ఇతర నివారణ చర్యలు కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. వారి వెంట రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్. ఎస్ఐ పాల్గొన్నారు

# ఎలిగేడులో కేజ్ వీల్ ట్రాక్టర్ స్వాధీనం

### ఎస్సై మధుకర్..
### యజమాని, డ్రైవర్‌పై కేసుకు రంగం సిద్ధం..
### ఇనుప చక్రాలతో రోడ్డెక్కితే కఠిన చర్యలు తప్పవు



**సుల్తానాబాద్, ఆగస్టు 04 (నినాదం):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్ అండ్‌బీ రోడ్డుపై కేజ్ వీల్ (ఇనుప చక్రాలు)తో అ క్రమంగా ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని చర్యలకు ఉపక్రమించారు. మం గళవారం ఉదయం స్థానిక పోలీసులు నిర్వహిం చిన పెట్రోలింగ్ సందర్భంగా ఈ ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, టూ 22 జు 9001 నంబర్ గల ట్రాక్టర్‌ను ఎలిగేడు గ్రా మానికి చెందిన మందల బండ ఐలయ్య (32) న డుపుతుండగా గుర్తించారు. విచారణలో ట్రాక్టర్ యజమాని అదే గ్రామానికి చెందిన ఏలుక కుమా రస్వామి (31) అని నిర్ధారించారు. బీటీ,సిమెంట్ రహదారులపై కేజ్ వీల్ ట్రాక్టర్లను నడపడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతిని ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లుతుందని ఎస్సై మధుకర్ తెలిపారు. ఇది చట్టవిరుద్ధమైన చర్య కావడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, యజమాని, డ్రైవర్‌పై న్యాయపరమైన, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని ఎలిగేడు తహసీల్దార్-ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌కు నివేదిక పంపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులు, రై తులకు హెచ్చరిక జారీ చేశారు. కేజ్ వీల్ (ఇ నుప చక్రాలు)తో రహదారులపై ట్రాక్టర్లను నడిపి ప్రభు త్వ రోడ్లను ధ్వంసం చేసే వారిపై ఇకపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు త ప్పవని స్పష్టం చేశారు

## బిజెపి ఆత్మపరిశీలనకు
# ఇదే సమయం !

సంపాదకీయం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధకారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మ డు రాష్ట్రా ల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవ లేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్దతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ల క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది. దేశంలో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగంలో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగిన్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

## నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ – మానవ చరిత్రలో
# చంద్రునిపై తొలి అడుగు వేసిన ధీరుడు

**ఆగస్టు 5..**

**నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జయంతి**



నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ —— ఈ పేరు వినగానే మానవ శాస్త్ర విజ్ఞాన సాధనలో అత్యున్నత ఘట్టం స్మరణ లోకి వస్తుంది. ఆయన చంద్రుడిపై తొలిసారిగా అడుగు పెట్టిన వ్యక్తిగా, కేవలం అమెరికాకే కాదు, ప్రపంచ మానవ జాతి విజయ గాధలకు సజీవ చిహ్నంగా నిలిచాడు. ఒక వైపు వైమానిక శాస్త్రానికి మార్గదర్శకుడై, మరోవైపు మానవ కలలకు సాధ్యతను నిరూపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. అందుకే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితం ఓ అధ్యాయంగా, ఆధ్యాత్మికంగా కూడ మానవోన్నతికి సంకేతంగా మారింది. నీల్ ఆల్డెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ —— అంతరిక్ష పరిశోధనకు, మానవ శాస్త్ర సాహసాలకు సజీవ సంకేతంగా నిలిచిన ఒక ప్రతిభాశాలి. అమెరికా దేశానికి చెందిన ఈ వ్యోమగామి, పైలట్, ఏరోనాటికల్ ఇంజనీర్, విద్యావేత్తగా అనేక రంగాలలో తన సత్తా చాటాడు. 1969 జూలై 20న చంద్రుడిపై అడుగుపె ట్టిన తొలి మానవునిగా ఆయన పేరును శాశ్వతంగా చరిత్రలో లిఖించు కున్నారు.

1930 ఆగస్టు 5న అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలోని వాపాకొనెటా అనే పట్టణంలో ఆయన జన్మించారు. బాల్యము నుంచే విమానాలపై ఆకర్షణతో ఆయన ఆకాశాన్ని తాకే కలలతో పెరిగాడు. 16వ ఏట ప్రైవేట్ పైలట్ లైసెన్స్ పొందిన ఆర్మ్‌స్ట్రాంగ్, పర్డ్యూ విశ్వ విద్యాలయంలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లో డిగ్రీ అభ్యసించాడు. కొరియన్ యుద్ధ సమయంలో అమెరికన్ నేవీలో పైలట్‌గా పనిచేసి అనేక యుద్ధ వాహనాలపై విజయ వంతమైన సాహసాలను నిర్వహించాడు. యుద్ధం తర్వాత వైమానిక పరిశోధనలో తల మునక లయ్యాడు.

1955లో నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్ (NACA) లో ప్రయోగాత్మక పైలట్‌గా చేరిన ఆర్మ్‌స్ట్రాంగ్, అధిక వేగం గల విమానాల పరీక్షలలో విశేషంగా పాల్గొన్నాడు. 1962లో నాసా వ్యోమగాముల బృందంలోకి చేరిన తర్వాత ఆయన ప్రయాణం మరింత పురోగతిని సంతరించుకుంది. 1966లో జెమినీ 8 మిషన్‌లో కమాండర్‌గా వ్యవహరించి అంతరిక్షంలో తొలిసారిగా డాకింగ్ అనే సాంకేతికతను విజయవంతంగా నిర్వహించాడు. ఇది చంద్ర యానానికి కీలకమైన సాంకేతిక విజయంగా పరిగణించ బడింది.

1969 జూలై 16న ప్రారంభమైన అపోలో 11 మిషన్, మానవజాతి చరిత్రలో విశిష్ట ఘట్టంగా నిలిచింది. ఈ మిషన్ ద్వారా చంద్రునిపై మానవుడి అడుగుపెట్టే యత్నానికి శ్రీకారం చుట్టారు. ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్‌లు ఈ మిషన్‌లో భాగస్వాములయ్యారు. జూలై 20న చంద్రుడిపై ఈగిల్ లూనార్ మాడ్యూల్ విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఆర్మ్‌స్ట్రాంగ్ తొలిసారి చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టి, మానవ చరిత్రను కొత్త దిశలో నడిపించాడు. "ఈ ఒక్క అడుగు మనిషికి చిన్నదైనా, మానవ జాతికి గొప్ప ముందడుగు" అని పలికిన ఆయన మాటలు శాశ్వతంగా చెవుల్లో మ్రోగుతూనే ఉంటాయి. ఆ సంఘటనను ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 60 కోట్ల మంది ప్రత్యక్షంగా టెలివిజన్ ద్వారా వీక్షించారు.

చంద్రయానం అనంతరం ఆర్మ్‌స్ట్రాంగ్ నాసా నుండి పదవీ విరమణ చేసి, సిన్సినాటి విశ్వ విద్యాలయంలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పని చేశాడు. ఆయన జీవితమంతా నిరాడంబరంగా, ప్రజల కీర్తికి దూరంగా, విజ్ఞాన నిష్ఠతో గడిపాడు. ప్రభుత్వాలకు సాంకేతిక సలహాలు అందిస్తూ, అంతరిక్ష పరిశోధనల భవిష్యత్తుకు దోహదం చేశాడు. యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన, భౌతిక శాస్త్రం పట్ల అవగాహన పెరిగేలా చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అయినా, ఎక్కడా తన ఘనతను కొనియాడు కోలేదు.

2012 ఆగస్టు 25న ఈ మహోన్నత వ్యక్తి కన్నుమూశాడు. ఆయన మరణానికి అమెరికా మాత్రమే కాక ప్రపంచ దేశాలన్నీ శోకసంద్రంలో మునిగి పోయాయి. నాసా కేంద్రాలు, పాఠశాలలు, రహదారులు ఆయన పేరుతో స్థాపించ బడ్డాయి. ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితగాథ యుగయుగాల పాటు యువతలో ఆత్మ విశ్వాసాన్ని, కలల సాధన తపనను నూరిపోస్తుంది.

ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం శాస్త్రీయ మైలురాయి కాదు – అది మానవోన్నతిని ప్రతిబింబించిన ఆత్మ నిష్ఠ అడుగు. శూన్యాకాశంలో భూమివాసి వేసిన ఆ అడుగు, మానవ బుద్ధికి, సంకల్పానికి, విజ్ఞానాన్వేషణకు సాక్ష్యంగా నిలిచింది. ఒక సాధారణ వ్యోమగామిగా ప్రయాణం ప్రారంభించిన ఆయన, మానవ చరిత్రలో ఒక గొప్ప ఆధ్యాత్మిక నడకను ఆవిష్కరించిన మహా పురుషుడిగా నిలిచి పోయాడు. భూమి నుంచి చంద్రుని దాకా విస్తరించిన ఆ నడక – ప్రతి మనిషిలోని కలల పక్షికి రెక్కలుగా నిలిచింది.

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ —— ఓ శక్తిమంతమైన శాస్త్ర విజ్ఞానికుడు మాత్రమే కాదు, మానవ కలల విశ్వ దీప్తి. ఆయన జీవితంలో ప్రతి అడుగు, ప్రతి విజయం మానవ జాతికి ఒక ఆశ, ఒక ఉత్తేజం. చంద్రునిపై వేసిన అడుగుతో ఆయన భూమిపై ఎన్నో తరాలకి దారి తెరిచాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై వేసిన అడుగు కేవలం ఒక శాస్త్రీయ ప్రగతికి సంకేతం మాత్రమే కాదు, అది మానవ శక్తి, కలలు, విజ్ఞానం, ప్రగతికి ప్రతీక. ఆయన జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుంది. నిరంతరం శ్రమిస్తూ, శాంతంగా విజయం సాధించిన ఆర్మ్‌స్ట్రాంగ్ చరిత్రలో అక్షరాలా వెలుగుతున్న నక్షత్రంగా నిలిచి పోతారు.

# తీర్పు రాకముందే.. తీర్పులా తీరు ఎందుకు?

**ఒక ఆరోపణ... ఒక చట్టపరమైన ప్రక్రియ... ఒక కుటుంబం ఎదురు చూపులు. క్రిమినల్ న్యాయ వ్యవస్థలో ప్రతి అడుగు ఒక వ్యక్తి జీవితాన్ని, అతని కుటుంబ పరిస్థితులను, సమాజంలో అతనిపై ఏర్పడే అభిప్రాయాలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుంది. ఆరోపణ నమోదైన క్షణం నుంచి దర్యాప్తు వరకు, అరెస్టు నుంచి రిమాండ్ వరకు, బెయిల్ నుంచి తుది తీర్పు వరకు జరిగే ప్రతి దశలో చట్టం, సాక్ష్యాలు, వ్యక్తిగత స్వేచ్ఛ, మానవీయ విలువల మధ్య సమతుల్యత అత్యంత కీలకం. ఇది కేవలం ఒక కేసు ప్రయాణం కాదు; ఒక మనిషి రాజ్యాంగ హక్కులు, ఒక కుటుంబం ఎదుర్కొనే ఆందోళన, ఒక సమాజం న్యాయవ్యవస్థపై ఉంచే విశ్వాసానికి సంబంధించిన ప్రశ్న. ఎందుకంటే చట్టం ముందు ప్రతి ఆరోపణకు సమాధానం సాక్ష్యాల ఆధారంగానే రావాలి. ప్రతి నిర్ణయం న్యాయబద్ధమైన ప్రక్రియ ద్వారానే జరగాలి. ప్రజాస్వామ్యంలో అసలైన పరీక్ష ఎన్ని చర్యలు తీసుకున్నారనే దానిలో కాదు.. ఆ చర్యలు ఎంత నిష్పాక్షికంగా, చట్టబద్ధంగా, మానవీయ దృష్టితో అమలయ్యాయనే దానిలో ఉంటుంది.**

అధికారానికి హద్దులు... బాధ్యతకు ప్రాధాన్యత

పోలీసులకు అరెస్టు చేసే చట్టబద్ధమైన అధికారం ఉన్నప్పటికీ, అది అపరిమితమైన అధికారం కాదు. ఆ అధికారం రాజ్యాంగ విలువలు, చట్టపరమైన ప్రమాణాలు, న్యాయ సమీక్షకు లోబడి ఉండే బాధ్యతాయుతమైన చర్య. జోగిందర్ కుమార్ వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం (1994) తీర్పులో సుప్రీంకోర్టు, అరెస్టు చేసే అధికారం ఉందని ప్రతి సందర్భంలో అరెస్టు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. భారతీయ నాగరిక సురక్షా సంహిత, 2023లోని సెక్షన్ 35 కూడా అరెస్టు కారణాల నమోదు వంటి అంశాలకు సంబంధించి చట్ట పరమైన ప్రమాణాలను నిర్దేశిస్తుంది. అయితే మరోవైపు, సాక్ష్యాల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితుల భద్రత వంటి అంశాల దృష్ట్యా అవసరమైన సందర్భాల్లో అరెస్టు చట్ట పరమైన చర్యగా మారవచ్చని వ్యవస్థ గుర్తిస్తుంది. అందుకే చట్టం చెప్పే సమతుల్య సూత్రం స్పష్టమైనది. అరెస్టు ఆవేశంతో కాదు.. అవసరం, ఆధారాలు, చట్టపరమైన ప్రమాణాల ఆధారంగా జరగాలి. ఎందుకంటే ప్రతి అరెస్టు వెనుక ఒక కేసు మాత్రమే ఉండదు. ఒక కుటుంబం ఎదుర్కొనే భయం, ఆందోళన, అనిశ్చితి కూడా ఉంటుంది. అధికారం కలిగి ఉండటం ఒక విషయం, ఆ అధికారాన్ని బాధ్యతతో, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా వినియోగించడం మరో విషయం.

మీడియా, సమాజం... నిజమైన న్యాయం

డిజిటల్ యుగంలో ఒక అరెస్టు లేదా కేసుకు సంబంధించిన సమాచారం క్షణాల్లో ప్రజల్లోకి చేరుతుంది. భారత ప్రెస్ కౌన్సిల్ రూపొందించిన పత్రికా నైతిక ప్రవర్తనా మార్గదర్శకాలు ప్రకారం, న్యాయస్థానాల్లో విచారణలో ఉన్న కేసుల విషయంలో మీడియా సంయమనం, బాధ్యతాయుతమైన వైఖరి, నిష్పాక్షికతను పాటించాలి. వాస్తవాలను ఆధారంగా చేసుకుని ప్రజలకు సమాచారం అందించడం, బాధితుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకు రావడం, ప్రజా ప్రయోజన అంశాలను ప్రశ్నించడం మీడియా బాధ్యత. అదే సమయంలో విచారణ పూర్తికాకముందే ఎవరినైనా నేరస్థుడిగా చిత్రీకరించడం న్యాయ సూత్రాలకు విరుద్ధం. బాధ్యతాయుతమైన జర్నలిజం న్యాయ ప్రక్రియకు అడ్డంకి కాదు, అది ప్రజల్లో చట్ట అవగాహన పెంచే వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేసే ప్రజాస్వామ్య శక్తి. చట్టం, మానవత్వం, మీడియా బాధ్యత. ఈ మూడు సమతుల్యంగా నడిచినప్పుడే సమాజంలో నిజమైన న్యాయ భావన బలపడుతుంది.

చట్టం మానవత్వంతో కలిసిన చోటే నిజమైన న్యాయం

క్రిమినల్ న్యాయ వ్యవస్థ బలం ఎన్ని అరెస్టులు జరిగాయనే దానిలో లేదు. ప్రతి కేసులో చట్టం ఎంత నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా పనిచేసిందనే దానిలో ఉంది. న్యాయవ్యవస్థ గొప్పతనం కేవలం తీర్పుల సంఖ్యలో కాదు, ప్రతి వ్యక్తి హక్కులు, స్వేచ్ఛ, గౌరవాన్ని కాపాడుతూ న్యాయం అందించే విధానంలో ఉంటుంది. న్యాయం అనేది కేవలం నేరస్థుడికి శిక్ష విధించడం మాత్రమే కాదు, నిర్దోషి హక్కులను రక్షిస్తూ, బాధితుడికి న్యాయం అందించే సమతుల్య వ్యవస్థ. ఫిర్యాదు ఒక ప్రారంభం మాత్రమే, అరెస్టు ఒక దర్యాప్తు దశ మాత్రమే, రిమాండ్ ఒక న్యాయ ప్రక్రియ మాత్రమే, బెయిల్ ఒక తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఈ ప్రతి దశలో చట్టం రాజ్యాంగ విలువలకు అనుగుణంగా, మానవీయ దృష్టితో ముందుకు సాగినప్పుడే ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుంది. ఎందుకంటే... చట్టం వెనుక ఒక మనిషి ఉన్నాడు... ప్రక్రియ వెనుక ఒక కుటుంబం ఉంది... ప్రతి కేసు వెనుక న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఒక సమాజం ఉంది.

వ్యాసకర్త :
ఆరెల్లి మల్లేష్ అడ్వకేట్,
ఎం.ఏ., బి.ఎడ్., ఎల్.ఎల్.ఎం.
9908702418



# తెలుగు గీత కవితకు జీవశైలి ఇచ్చిన వడ్డేపల్లి

**ఆగస్టు 5...గేయ గంధర్వుడు**

**వడ్డేపల్లి కృష్ణ జయంతి**

తెలుగు భాషా సాహిత్యంలో గేయ సాహిత్యానికి విలక్షణ శైలి, హృదయాన్ని తాకే భావ వృద్ధి, సంగీతానికి తగిన పద సౌందర్యాన్ని అందించిన అరుదైన రచయిత వడ్డేపల్లి కృష్ణ (ఆగస్టు 5, 1948 – సెప్టెంబర్ 6, 2024). లలిత గీతాల నుంచి భక్తి గీతాల వరకు, జానపద గేయాల నుంచి చలనచిత్ర పాటల దాకా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేసిన వారు. ఆయన రచనలు వినిపించడమే కాదు, హృదయాన్ని పరవశింప జేసే శక్తిని కలిగి ఉన్నాయి.

1948 ఆగస్టు 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఒక చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి కృష్ణ గారికి చిన్ననాటి నుంచి సాహిత్యం, సంగీతంపై మక్కువ ఉండేది. తల్లిదండ్రులు లక్ష్మమ్మ, లింగయ్యల అనుసంధానంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే కవిత్వానికి ఆకర్షితులయ్యారు. సినారె ప్రభావం స్పష్టంగా కనిపించే ఆయన పదబంధాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం కాలక్రమేణా గేయసాహిత్యానికి సజీవ ముద్రగా మారాయి.

1968లో "స్రవంతి", "కృష్ణా పత్రిక"లలో పద్యాలు, గేయాలు ప్రచురితమవడం ద్వారా ఆయన రచనా జీవితం మొదలైంది. 'కవికల్యాణం', 'గడ్డిపువ్వు', 'గాంధీ', 'మూడుపూలు ఆరుకాయలు', 'సంక్రాంతి లక్ష్మి ', 'స్వదేశీయం', 'వివేకానంద విజయం', 'ఆమ్రపాలి', 'బతుకమ్మ', 'జయజయహే తెలంగాణ', 'రమణీయ రామప్ప' వంటి అనేక సంగీత నృత్యరూపకాలు వ్రాసిన ఆయన, జాతీయ, ప్రాంతీయ నేపథ్యాలను భావప్రధానంగా మలచగల గుణాన్ని కలిగి ఉన్నారు.

ఆకాశవాణి ద్వారా ప్రసారమైన ఆయన లలిత గీతాలు సామాన్య శ్రోతల నుండి సాహిత్య ప్రియుల దాకా విశేష ఆదరణ పొందాయి. "ఎందుకో ఈ కళ్లలో", "వచ్చే సాయంకాలం మౌనమే పలుకేలా", "తల్లి నీ చూపే దేవుడయ్యేను" వంటి పాటలు శ్రోతల మధుర జ్ఞాపకాల్లో నిలిచి పోయాయి. 'చిత్రాలకు గీతాలు రచించిన ఆయన, చలన చిత్ర గేయ సాహిత్యంలో సాహిత్య విలువను నిలబెట్ట గలిగిన అరుదైన రచయితగా గుర్తింపు పొందారు. ఆయన టెలివిజన్ సీరియల్స్ కూడా రూపొందించారు, వాటిలో "భక్త కవి పోతన", "భారతీయ సంస్కృతీ శిఖరాలు" ముఖ్యమైనవి. "గోభాగ్యం" లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో స్పెషల్ జ్యూరీ అవార్డు కూడా అందుకున్నారు.

అవగాహనతో కూడిన పద వినియోగం, శ్రావ్యమైన పద బలంతో కూడిన రచనలు ఆయన శైలికి ప్రధానంగా నిలిచాయి. ఆయన భక్తి గీతాలు ఆలయాల్లో, భజనల్లో ప్రతిరోజూ వినిపించేవే. ఆయన రచనలు కేవలం వినోదం గానీ, ఆధ్యాత్మిక అనుభూతికే పరిమితం కాకుండా, భావ వ్యక్తీకరణకు, తాత్వికతకు ఆవిష్కారంగా నిలిచాయి. సంగీతం, పద సౌందర్యం రెండింటికీ సమాన ప్రాముఖ్యత ఇస్తూ రచించగల శక్తి ఆయనకు ప్రత్యేకత నిచ్చింది.

సాహిత్య సేవలకు గుర్తింపుగా ఆయనకు 'నంది అవార్డు', 'తెలుగు యూనివర్శిటీ గౌరవ సత్కారం', సినారె అవార్డు, మల్లాది' స్మారక పురస్కారం, దాశరథి మెమోరియల్ అవార్డు, ఆత్రేయ అవార్డు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం, రవీంద్రభారతి' లో గవర్నర్ సమక్షంలో అక్కినేని నాగేశ్వరరావుచే కవి సత్కారం వంటి అనేక పురస్కారాలు లభించాయి. ఆయనకు "గేయ కిరీటి", "లలితశ్రీ", "కవన ప్రజ్ఞ" వంటి బిరుదులు లభించాయి. నంది అవార్డ్స్ కమిటీ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యునిగా, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమాల జడ్జిగా కూడా ఆయన సేవలు అందించారు.

వెయ్యికి పైగా లలిత గీతాలను రచించిన ఆయన, "కరీంనగర్ క్షేత్రాలు" అనే ఆడియో సీడీ ద్వారా భక్తి పరంగా ప్రాంతీయ క్షేత్రాలకు విశిష్టతను చాటారు. "వెలుగచ్చింది" అనే నాటకంలో తెలంగాణ భాష, యాస పట్ల ఆయనకు ఉన్న మక్కువను చాటి చెప్పారు. తెలంగాణ భూమికి సంగీతార్పణంగా "జయజయహే తెలంగాణ" అనే నృత్యరూపకం ద్వారా తన చారిత్రక భావనను ప్రతిబింబించారు.

ఆఖరి దశలో అనారోగ్యంతో బాధ పడుతున్న కృష్ణ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబరు 6న మరణించారు. ఆయన మరణం తెలుగు గేయ సాహిత్య ప్రపంచానికి తీరని లోటు. కానీ ఆయన రచనలు, గీతాలు, పదాల సుగంధం పుస్తకాలుగా, ఆల్బములుగా, జ్ఞాపకాలుగా జీవించి ఉంటాయి.

వడ్డేపల్లి కృష్ణ ఒక గేయ రచయితగా మాత్రమే కాక, భావ వేధనకు నిలయమైన కవిగా, సమాజ స్పందనలకు ప్రతిరూపమైన సృజన కర్తగా, సంగీతానికి సాహిత్య గంభీరతను నూరిన ప్రకాశమయమైన ప్రతిభావంతుడిగా నిలిచి పోతారు. ఆయన రచనలన్నీ భావితరాలకు శ్రావ్యమైన ఆదర్శంగా నిలవడం ఖాయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**



# పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

## 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

హైదరాబాద్ : ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ `ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ `ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మ డు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమ నాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మ త్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ` ఈం T ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# జవహర్ నగర్ రోడ్ల వెంబడి 'చెత్త' బతుకులు

- వీధి పాలవుతున్న బాల్యం, వృద్ధాప్యం
- "సంక్షేమానికి" నోచుకోని సర్కారు పథకాలు





**జవహర్ నగర్ ఆగస్టు 4 (నినాదం): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల వద్ద చెత్త ఏరుకునే వృద్ధులు అనాధల జీవన పరిస్థితి అత్యంత ధమనీయంగా ఉన్నది. దాదాపుగా 351 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల లో ప్రతిరోజు దాదాపుగా పదివేల టన్నుల వ్యర్థాలు వచ్చి చేరే క్రమంలో ఈ ప్రాంతంలో వందలాది మంది వృద్ధులు, బాలలు పొట్టకూటి కోసం ప్రాణాలను పణంగా పెడుతూ చెత్త ఏరుకొని జీవిస్తున్నారు.** ముఖ్యంగా ఇక్కడ వృద్ధులు వృద్ధాప్యంలో చెత్త ఏరుకునే పని ( రాగ్ పికింగ్) చేసే వృద్ధుల, బాలల పరిస్థితి అత్యంత ధమనీయంగా ఉంది. శారీరక శ్రమ చేయలేని వయసులో కూడా వారు పొట్టకూటి కోసం ఈ ప్రమాదకరమైన వృత్తిపై ఆధారపడవలసి వస్తుంది.

**1.చెత్త ఏరుకునే వారి (రాగ్ పికింగ్) సమస్యలు:** ఆరోగ్య సమస్యలు వీరు ఎలాంటి రక్షణ కవచాలు అనగా గ్లౌజులు మాస్కులు లేకుండా పదునైన గాజు ముక్కలు రసాయనాలు, ఇన్ఫెక్షన్ కలిగించే వ్యర్థ పదార్థాలను తాకడం వల్ల మీరు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారు.

**2. ఆర్థిక దోపిడీ:** వీరు సేకరించిన ప్లాస్టిక్ ఆయుధం వంటి రీసైక్లింగ్ వస్తువులను స్థానిక వ్యాపారులకు చాలా తక్కువ ధరలకే (కిలో ఐదు రూపాయల నుండి 15 రూపాయలకు) అమ్ముకోవాల్సి వస్తోంది).

**3. సామాజిక నిర్లక్ష్యం:** సమాజంలో వీరికి తగిన గుర్తింపు గౌరవం లభించకపోవడం గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. 3. బాల కార్మిక వ్యవస్థ: సరైన విద్య అందకపోవడం వల్ల చాలామంది చిన్న పిల్లల సైతం ఈ వృత్తిలోకి దిగుతున్నారు.



**ప్రభుత్వ చర్యలు: 1.** నమస్తే పథకం: కేంద్ర ప్రభుత్వం నమస్తే స్కీం పరిధిని విస్తరించి అందులో చెత్త ఏరుకునే వారిని కూడా చేర్చింది. దీని ద్వారా వారికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా గుర్తింపు కార్డులు వారి పిల్లలకు స్కాలర్షిప్ లు అందిస్తున్నారు. **2. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్2026:** కేంద్ర పర్యావరణ శాఖ తీసుకువచ్చిన కొత్త నియమాల ప్రకారం చెత్తను ఇళ్ల వద్ద నుండి నాలుగు రకాలుగా (తడి, పొడి, సానిటరీ ప్రమాదకమైన వ్యర్థాలు వేరు చేయడం తప్పనిసరి చేశారు. ఇది చెత్త ఏరుకునే వారి పనిని సులభతరం సురక్షితం చేస్తుంది. **3. స్వచ్ఛ భారత్ మిషన్:** వివిధ నగరాలలో ఎన్జీవోల సహాయంతో చెత్త ఏరుకునే వారికి అధికారిక శిక్షణ ఇచ్చి మున్సిపాలిటీల పరిధిలోకి తీసుకువస్తూ సామాజిక జీవన ప్రమాణాలు పెంచవచ్చు. ఈ విధమైన పథకాలతో జవహర్ నగర్ ని రాగ్ పికింగ్ ఫ్రీ ఏరియాగా మార్చి వృద్ధులను, బాలబాలికలను చెత్త ఏరుకునే పని నుండి విముక్తి కల్పించి. బాల బాలికలను విద్యాసంస్థలలో వృద్ధులను ఆశ్రమా లలో చేర్పించి ప్రభుత్వం వారికి సరియైన సౌకర్యాలు కల్పించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

## పూట గడవాలంటే కష్టంగా ఉంది

మాది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని గండిపేట ప్రాంతం పొట్టకూటి కోసం కుటుంబంతో సహా హైదరాబాదులోని జవహర్ నగర్,(సిపిఐ కాలనీ)కి వలస వచ్చి గుడిసె వేసుకొని జీవిస్తున్నాం. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు మావి. పూట గడవడం కోసం చెత్త ఏరుకొని ఈ వయసులో బతుకును వెల్లదీస్తున్నాం. ఈ వృద్ధాప్యంలో మాకు ఆదరణ చూపే వారే కరువయ్యారు. ప్రభుత్వం ఇకనైనా మాకు వృద్ధాప్య పింఛన్ తో పాటు జీవనోపాధి కోసం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తే ఈ వయసులో ఆనందంగా ఉంటాం. (దండుగుల రాములమ్మ. సిపిఐ కాలనీ డెంటల్ కాలేజ్ దగ్గర.)

## అర్ధాకలితో జీవిస్తున్నాం

వృద్ధులమైన మేము అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాం. అర్ధాకలితో జీవిస్తున్నాం. పూట గడవాలంటే కష్టంగా ఉండటంవల్ల తప్పనిసరి పరిస్థితులలో ఈ వృత్తిని నమ్ముకొని ఉదయం 6 గంటలకు రోడ్ల మీదికి వచ్చి చెత్త వాటర్ బాటిళ్లు తదితర ప్లాస్టిక్ సామాన్లను వేరుకొని అమ్మి జీవిస్తున్నాం. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకొని సరియైన వసతులు కల్పించి మా జీవితాలను బాగు చేయాలి. (బలరాం గబ్బిలాల పేట).

## వృద్ధుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంది

తెలంగాణ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ముఖ్యంగా జవహర్ నగర్ లో డంపింగ్ ఏరియాలలో రోడ్ల మీద చెత్త ఏరుకొని జీవించే అభా గ్యుల పరిస్థితులను చక్కదిద్దేందుకు వజ్రేశ్ యాదవ్ సహకారంతో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేయటానికి సాయి శక్తులా కృషి చేస్తాం. (ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాచారం ఫైర్ విక్టిమ్ కాలనీ)

# 'చెరువు' పై సర్వే..

- 'నినాదం' కథనంతో కదిలిన యంత్రాంగం..
- చేపల చెరువుపై అధికారుల సర్వే ప్రారంభం






**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 4 (నినాదం):** మండలంలోని చాతకొండ రేంజ్ పరిధిలో సర్వే నంబర్--122లో ఉన్న అటవీ భూమిలో ఏర్పాటు చేసినట్లు ఆరోప ణలు ఎదుర్కొంటున్న చేపల చెరువుల పై అధికార యంత్రాంగం కదిలింది. ఇటీవల ఈ అంశంపై వెలువడిన ఫారెస్ట్ లో చేపల చెరువు కథనం నేపథ్యంలో పాల్వంచ ఎఫ్డిఓ బాబు అదేశాల మేరకు చాతకొండ రేంజ్ అటవీ అధికారిని కనకమ్మ అధ్వర్యంలో మంగళవారం గూగుల్ ఎర్త్ ద్వారా అచెరువులను క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. అయితే సుమారు 10 నుంచి 20 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించి చేపల చెరువు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చేపల చెరువు కొనసాగింపునకు సంబంధించిన అన్ని అనుమతులు, భూ రికార్డులు, ఇతర పత్రాలను సమర్పించాలని సంబంధిత వ్యక్తులకు అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. వాటిని పరిశీలించిన తరువాత జిల్లా అటవీశాఖాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్రావు, బీట్ ఆఫీసర్ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సర్వే పై ప్రజల అనుమానాలు..**

అయితే ఈ సర్వే కేవలం కాగితాలకే పరిమితం అవుతుందా? లేక ఆక్రమణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? అనే అంశంపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వ భూములను పరిరక్షించాలంటే అధికారులు నిష్పాక్షికంగా విచారణ పూర్తి చేసి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతు న్నారు. సర్వే నివేదిక అనంతరం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

## రోజూ నీళ్లు బాగా తాగితే
# మొటిమలు తగ్గిపోతాయా?



యుక్త వయసులో ప్రతిఒక్కరూ ఎదుర్కొనే ప్రధాన సమస్య మొటిమలు. ముఖంపై మొటిమలు రాగానే కొందరు రకరకాల క్రీములు ట్రై చేస్తుంటారు. కొందరు సరిపడా నీళ్లు తాగితే మొటిమలు తగ్గుతాయని సలహా ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్ని చిట్కాలు, ట్రీట్మెంట్స్ ట్రై చేసినా తగ్గని మొటిమలు కేవలం నీరు తాగితే తగ్గిపోతాయా అనే డౌట్ చాలా మందికి ఉంటుంది. అదే సమయంలో నిజంగా నీళ్లు ఎక్కువగా తాగితే మొటిమలు తగ్గుతాయా? అసలు మొటిమలకు కారణం ఏంటి, రోజూ ఎన్ని నీళ్లు తాగాలి, అసలు నీళ్లకు, మొటిమలకు ఉన్న సంబంధం ఏంటి అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. చాలామంది ఇబ్బందిపడే సౌందర్య సమస్యల్లో మొటిమలు ప్రధానమైనవవి అని చెప్పొచ్చు. ముఖ్యంగా టీనేజ్లో, ఇరవైలలో మొటిమల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ వయస్సులో ఉండే వారు ముఖంపై ఒక్క మొటిమ వచ్చినా ఇబ్బంది పడిపోతూ ఉంటారు. పింపుల్స్ సమస్యను తగ్గించడానికి రకరకాల క్రీమ్లు వాడుతుంటారు, ఇంటి చిట్కాలు పాటిస్తారు, ఫేస్ ప్యాక్లు వేస్తుంటారు, రకరకాలు ట్రీట్మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. ఇవి ఫాలో అయిన తర్వాత మొటిమలు తగ్గినా, మళ్లీ వచ్చేస్తుంటాయి. అయితే కొందరు నీళ్లు ఎక్కువగా తాగితే మొటిమల సమస్య తగ్గిపోతుందని సలహాలు ఇస్తుంటారు. నిజంగా నీళ్లు తాగితే మొటిమల సమస్య కంట్రోల్ అవుతుందా? ఎంత ట్రై చేసినా తగ్గని మొటిమలు రోజూ ఎక్కువగా నీళ్లు తాగితే తగ్గిపోతాయా? అనే సందేహాల గురించి తెలుసుకోవాలి.



## వేతన పరిమితి రూ.25000కి పెంచితే..
# చేతికి వచ్చే జీతం తగ్గుతుందా?

### పెన్షన్ పరిస్థితి ఏంటి?

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ వేతన పరిమితిని రూ. 25000 లకు పెంచాలన్న ప్రతి పాదనకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపి కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఉద్యోగుల వేతన పరిమితి పెంచితే చేతికి వచ్చే జీతం తగ్గుతుందా ? ఈపీ ఎస్ పెన్షన్ ఎంత మేర పెరగవచ్చు ? ఉద్యోగు లకు కలిగే లాభాలు ఏంటి ? ఈ కథనం ద్వారా అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

**ఈపీఎఫ్ వేతన పరిమితి రూ. 2500లకు పెంపు**

ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఙూఖీూ) నుంచి త్వరలోనే పెద్ద శుభవార్త అందే అవకాశం ఉంది. ఉద్యోగుల పెన్షన్ పథకం ఈపీఎస్ కింద వర్తిచే కనీస వేతన పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ. 15000 నుంచి రూ. 25000లకు పెంచేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికీ ఈ ప్రతిపాదనకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపి కేబినేట్ ఆమోదం కోసం పంపించినట్లు సమాచారం. ఒక వేళ ఈ నిర్ణయం అమలులోకి వస్తే ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత పొందే నెలవారీ పెన్షన్ భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ వేతన పరిమితి పెంపు వల్ల పెన్షన్ లెక్కలు ఎలా మారతాయి? నెలకు ఎంత పెన్షన్ పెరిగే అవకాశం ఉంది? మీ చేతికి వచ్చే జీతం, పీఎఫ్ లంప్ సమ్ ఫండ్ పై దీని ప్రాభావం ఎలా ఉంటుంది? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**పెన్షన్ ఎలా లెక్కిస్తారు?**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ నిబంధనల ప్రకారం నెలవారీ పీఎఫ్ పెన్షన్ను ప్రత్యేక ఫార్ములా ద్వారా లెక్కిస్తారు. నెలవారీ పెన్షన్= (పెన్షనబుల్ జీతం శ మొత్తం సర్వీస్)/ 70 అనే ఫార్ములా ఉపయోగిస్తారు. ఇక్కడ పెన్షనబుల్ జీతం అంటే ఉద్యోగి రిటైర్ అవ్వడానికి ముందు చివరి 60 నెలల సగటు బేసిక్ పే ప్లస్ డీఏ. ప్రస్తుతం ఈ పెన్షనబుల్ జీతం గరిష్ఠ పరిమితి రూ. 15000గా ఉంది.

రూ. 25000లకు పెంచితే వచ్చే మార్పులు ఇవే వేతన పరిమితి రూ. 25000లకు పెరిగితే పెన్షన్ మొత్తంలో దాదాపు 67 శాతం పెరుగుదల ఉండే అవకాశం ఉంది.

యజమాని జమ చేసే ఈపీఎశ్ వాటా (8.33 శాతం) ప్రకారం ప్రస్తుతం నెలకు రూ. 1250 ఉండగా కొత్త రూల్స్ వస్తే నెలకు రూ. 2083 అవుతుంది. ఈపీఎస్ పెన్షన్కు అదనంగా రూ. 833 వెళ్తుంది. గరిష్ఠ నెలవారీ పెన్షన్ (35 ఏళ్ల సర్వీస్ ఉంటే) ప్రస్తుత నిబంధనల ప్రకారం నెలకు రూ. 7500 వస్తుంది. అదే కొత్త రూల్స్ వస్తే రూ. 12,500 నెలకు అందుతాయి. అంటే అదనంగా రూ. 5000 చొప్పిన పెన్షన్ లభిస్తుంది.

**ఉద్యోగులకు కలిగే లాభాలు ఇవే**

రిటైర్మెంట్ తర్వాత స్థిరమైన ఆదాయం కోరుకునే వారికి ఇది గొప్ప ప్రయోజనం కలిగిస్తుంది. ఇప్పటి వరకు గరిష్ఠంగా రూ. 7500 మాత్రమే వచ్చే పెన్షన్, కొత్త నిబంధనతో గరిష్ఠంగా రూ. 12,500 వరకు పెరిగే అవకాశం ఉంది. యాజమాని చెల్లించే 12 శాతం కాంట్రిబ్యూషన్లో పెన్షన్ ఫండ్ కి ఎక్కువ భాగం రూ. 2083 వెళ్లడంతో పీఎఫ్ ఖాతాలో జమ అయ్యే మొత్తం దాదాపు రూ. 1167 వరకు తగ్గుతుంది. దీనివల్ల రిటైర్మెంట్ సమయంలో ఒకేసారి చేతికి వచ్చే లంప్ సమ్ ఫండ్ కాస్త తగ్గవచ్చు. కానీస ప్రతి నెలా వచ్చే గ్యారెంటీ పెన్షన్ పెరుగుతుంది. ప్రస్తుతం పీఎఫ్ వేతన పరిమితి రూ. 15000గా ఉండగా ఉద్యోగి జీతం నుంచి నెల నెలా గరిష్ఠంగా 12 శాతం చొప్పున రూ. 1800 పీఎఫ్ ఖాతాకు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, రూ. 25000లకు పెంచితే ఇది రూ. 3000లకు పెరుగుతుంది. అంటే చేతికి వచ్చే జీతం తగ్గే అవకాశం ఉంది. అయితే, యాజమాన్యం కాంట్రిబ్యూషన్ పెరుగుతుంది కాబట్టి ఓవరాల్ గా చూసుకుంటే ప్రయోజనకరమేనని చెప్పవచ్చు.



## ఐటీఆర్ ఫైల్ చేసిన వారికి..
# వాట్సప్‌లో ట్యాక్స్ నోటీసులు




### మీకూ వస్తే ఏం చేయాలంటే?

ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేసిన వారికి ఐటీ శాఖ వివిధ రకాల నోటీసులు పంపిస్తుంది. ప్రతిదానికీ కంగారు పడాల్సిన పని లేదు. అయితే, ప్రస్తుతం వాట్సప్ ద్వారా నోటీసులు వస్తున్నాయి. ఇలా మీకూ వాట్సప్‌లో నోటీసులు వస్తే తస్మాత్ జాగ్రత్త. అవి సైబర్ నేరగాళ్ల పని అయి ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ ఇలా వాట్సప్ ద్వారా నోటీసులు పంపించదు. మరి మీకూ ఇలా నోటీసు వస్తే ఏం చేయాలి అనే వివరాలు తెలుసుకుందాం.

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ చేసి రీఫండ్ కోసం ఎదురుచూస్తున్నారా? ఈ క్రమంలోనే మీకు వాట్సప్ ద్వారా ఆదాయపు పన్ను విభాగం నుంచి నోటీసు వచ్చిందా? అయితే అలర్ట్. ఇలా వాట్సప్ ద్వారా ఐటీ నోటీసు వచ్చినట్లయితే ఆందోళన చెందకుండా అది ఎక్కడి నుంచి వచ్చిందో పరిశీలించాలి. అందులో ఉండే ఎలాంటి లింకులపై క్లిక్ చేయకండి. పొరపాటున క్లిక్ చేశారో సైబర్ నేరగాళ్ల వలకు చిక్కినట్లే. ప్రస్తుతం ఐటీఆర్ ఫైలింగ్ సీజన్ (ఌ= ఖీఅశ్రీఅఅస్త్రూముంశీఅ) కావడంతో సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తూ ట్యాక్స్ చెల్లించే వారిని మోసగించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకుందాం.

ఇప్పటికే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ చేసిన వారు, రిటర్నులు దాఖలు చేయాల్సిన వారే లక్ష్యంగా వారి వాట్సప్‌కి లేదా ఇతర మెసేజింగ్ వేదికల ద్వారా సందేశాలు పంపిస్తున్నారు. ట్యాక్స్ రీఫండ్ల కోసం ఎదురుచూస్తున్నవారు, డెడ్‌లైన్ దాటినా రిటర్నులు ఫైల్ చేయని వారు తమకు నోటీసు వచ్చిందేమోనన్న భయంతో వాట్సప్ ద్వారా వచ్చిన లింకులను క్లిక్ చేసే అవకాశం ఉంటుంది. ఇదే అదునుగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు వాట్సప్ ద్వారా ట్యాక్స్ నోటీసులు అంటూ ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నట్లు సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఎంబ్లమ్‌తో కూడిన డీపీతో, గుర్తు తెలియని వాట్సప్ నంబర్ నుంచి ఇలాంటి నోటీసులు పంపిస్తున్నారు రిటర్నుల్లో తప్పుడు సమాచారం నమోదు చేశారని, లేదా ఏదైనా ఇతర కారణం చెబుతూ భయపెట్టే ప్రయత్నం చేస్తుంటారు. దీనిపై స్పందించేందుకు జిప్ లేదా .వఞవ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తారు. అలా వచ్చిన ఫైల్ పై క్లిక్ చేస్తే మీ ఫోన్లో మాల్‌వేర్ మీకు తెలియకుండానే చేరుతుంది. మీకు వచ్చే ఎస్ఎంఎస్‌లు, ఓటీపీలు, కాంటాక్టు వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్తాయి. బ్యాంకింగ్ యాప్స్‌కు సంబంధించిన యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌తో పాటు ఇతర సున్నితమైన సమాచారం దొంగలిస్తారు. కాబట్టి ఇలా వాట్సప్ లేదా ఇతర మార్గాల ద్వారా సందేశాలు వచ్చినప్పుడు వాటిల్లో ఉండే లింకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. ఇలాంటి నోటీసులకు స్పందించొద్దని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఐటీ విభాగం నుంచి నోటీసులు ఎప్పుడైనా రిజిస్టర్డ్ మెయిల్ ఐడీకి వస్తుంది. ఐటీఆర్ పోర్టల్‌లోకి వెళ్లి చెక్ చేసుకోవచ్చు. కానీ, ఇలా వాట్సప్ ద్వారా ఐటీ శాఖ ఎప్పుడూ నోటీసులు పంపించదు. అందులోనూ లింకులపై క్లిక్ చేయాలని చెప్పదు. అలా అడిగారు అంటే అది సైబర్ నేరగాళ్ల పనే అని అర్థం చేసుకోవాలి. మీకు ఎలాంటి సందేహం ఉన్నా ఇ–ఫైలింగ్ పోర్టల్ లోకి వెళ్లి మీ రీఫండ్ స్టేటస్ చెక్ చేస్తే అన్ని వివరాలు తెలిసిపోతాయి.

## ఆ బ్యాంకుల్లో
# ఎఫ్‌డి చేసే వారికి గుడ్‌న్యూస్




### అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్.. ఇక ఆ టెన్షన్ లేదు..!

అక్టోబర్ 1 నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే వారికి కొత్త రూల్స్ అమలులోకి రానున్నాయి. అయితే, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకు వర్తించేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ఎఫ్‌డీ నియమాలు తీసుకొస్తోంది. ఉదయం 10 గంటలకల్లా వడ్డీ రేట్లు ప్రకటించడం, అన్ని బ్రాంచ్‌ల్లో ఒకే రేటు అమలు చేయడం వంటివి ఉన్నాయి. ఇక రూ. 3 కోట్లు దాటిన బల్క్ డిపాజి ట్లకు ప్రత్యేక రూల్స్ తీసుకొస్తు న్నారు. మరి ఆ వివరాలను ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన రాబడి అందించే మార్గం ఫిక్స్‌డ్ డిపాజిట్లు అయితే, డిపాజిట్లు చేసే వారు నిబంధనలు కచ్చితంగా తెలుసుకోవాలి. సాధారణ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కాస్త ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తుంటాయి. దీంతో చాలా మంది అటువైపు మొగ్గు చూపుతుంటారు. చాలా బ్యాంకులు ఎఫ్‌డీ చేసే సమయంలో వడ్డీ రేట్లు చెబుతుంటాయి. అలాగే వెబ్ సైట్లో సరైన సమాచారం అప్‌డేట్ చేయవు. కానీ కొత్త నిబంధనల ప్రకారం ఇక నుంచి స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు రెగ్యులర్, బల్క్ (దీబశ్రీని) డిపాజిట్ల వడ్డీ రేట్లకు సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే అధికారిక వెబ్‌సైట్లో పొందుపరచాలి. దీంతో కస్టమర్ ఏ బ్రాంచ్‌కు వెళ్లకుండానే వడ్డీ రేట్లను తెలుసుకోవచ్చు.

# లిస్టింగ్ తర్వాత నెలలోనే 50 శాతం పతనం

*స్టాక్ మార్కెట్ సూచీలు మంగళ వారం సెషన్‌లో భారీ నష్టాల్లో ట్రేడవుతు న్నాయి. సెన్సెక్స్ 400, నిఫ్టీ 330 పాయింట్లు పతనమయ్యాయి. అయితే ఇలా మార్కెట్లు పడుతున్నా ఒక టెక్స్‌టైల్ స్టాక్ ఏకంగా 10 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దీంతో ఇన్వెస్టర్లకు మంచి లాభాల్ని అందించింది. దీని గురించి తెలుసుకుందాం.*



**ఆస్థా స్పింటెక్స్ షేర్లు**

భారత స్టాక్ మార్కెట్లలో లాభాల జోరుకు అడ్డుకట్ట పడింది. గత కొద్ది సెషన్లుగా మంచి లాభాల్లోనే ట్రేడవుతూ వచ్చిన సూచీలు ఇప్పుడు ఆగస్ట్ 4 సెషన్‌లో (మంగళవారం) నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఆరంభంలో ఫ్లాట్‌గానే ట్రేడయినప్పటికీ మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 200 పాయింట్లకుపైగా లాభాల్లో కూడా ట్రేడయినా ఇప్పుడు వార్త రాసే సమయంలో మధ్యాహ్నం 2 గంటలకు చూస్తే సెన్సెక్స్ 400 పాయింట్లు తగ్గి 78,240 స్థాయిలో ఉంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ సెబీ ఈక్విటీ మార్కెట్ల ట్రేడింగ్‌లో కొత్త పద్ధతిని అమలు చేయగా ఇది మరింత భారీగా తగ్గింది. సెన్సెక్స్ 0.50 శాతం తగ్గితే నిఫ్టీ 1.30 శాతం లేదా 330 పాయింట్లకుపైగా పడిపోయి ప్రస్తుతం 24,440 స్థాయిలో ఉంది. గత కొన్ని సెషన్లలో సూచీలు పుంజుకోగా ఇప్పుడు ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. అయితే మార్కెట్ లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ భారీగా దూసుకెళ్తోంది. అదే ప్రముఖ టెక్స్‌టైల్ స్టాక్ ఆస్థా స్పింటెక్స్ లిమిటెడ్. ఇది కిందటి సెషన్‌లో రూ. 76.12 వద్ద ముగియగా ఇవాళ ఏకంగా 10 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టి రూ. 83.73 వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్లు పడుతున్నా ఈ స్టాక్ పుంజుకునేందుకు ఒక ఆర్డరే కారణం. అవును ఫాల్కన్ యార్న్స్ నుంచి రూ. 51 కోట్ల విలువైన ఆర్డర్‌ను దక్కించుకోగా ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఒక్కసారిగా భారీగా షేర్లను కొనుగోలు చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో కీలక విషయాల్ని వెల్లడించింది. 10కిపైగా దేశీయ వినియోగదారుల నుంచి మొత్తం సుమారు 17.35 లక్షల కేజీల కాటన్ నూలుకు (యార్న్) సంబంధించిన 38 ఆర్డర్లను పొందినట్లు కంపెనీ ధ్రువీకరించింది. ఈ కంపెనీ ఇటీవలే స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయింది. ఇష్యూ ప్రైస్ రూ. 136 గా ఉండగా సుమారు 4.41 శాతం డిస్కౌంట్‌తో రూ. 130 వద్ద ఈ ఏడాది జులై 6నే దలాల్ స్ట్రీట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఒక దశలో రూ. 140.01 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకినా అక్కడి నుంచి భారీగా పడిపోయింది. ఈ క్రమంలోనే నెల రోజుల్లోనే 50 శాతం వరకు పతనంతో రూ. 74.40 వద్ద 52 వారాల కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఆ స్థాయి నుంచి ఇప్పుడే మళ్లీ పుంజుకోవడం విశేషం. ఐపీఓ లిస్టయి గరిష్ఠ స్థాయి నుంచి 50 శాతం వరకు పడిపోయిన స్టాక్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటుందన్నమాట.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం
- అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన





**పటాన్చెరు, ఆగస్టు 04 (నినాదం):** ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని.. వాటి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి బాల వికాస ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారికి సూచించారు. గడ్డపోతారా మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇష్టపడి చదివి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు విద్యను కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి ఒక సాధనంగా భావించాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, ప్రతిభకు కృషి తోడైతే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పరిశ్రమలు విద్యారంగం అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేకపోవడం మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ప్రత్యక్షంగా చూస్తున్నానని.. వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను ఆదేశించారు. వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో ఆప్షన్ సభ్యులు రవీందర్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, మోల్డ్ టెక్ పరిశ్రమ ప్రతినిధి ఉగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాలపై అవగాహన

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, ఆగస్టు 4(నినాదం ):** కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగృక్త దివస్ కార్యక్రమంలో భాగంగా, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మార్కెట్ ప్రాంతాలు, అలాగే ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ఇతర ప్రదేశాల్లో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలు, పెట్టుబడి ఆఫర్లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌లను మాత్రమే వినియోగించాలన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయడం వల్ల త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల అప్రమత్తతే అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడంతో పాటు, కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు శ్రేష్టం



**మిరుదొడ్డి, ఆగస్టు 04 (నినాదం):** దుబ్బాక ప్రాజెక్ట్, మిరుదొడ్డి మండలకేంద్రంలోని నాలుగవ సెక్టార్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను మంగళ వారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు తాగించాలని సూచించారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. ముర్రుపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచడం తో పాటు జ్ఞాపక శక్తిని పెంచుతాయని అన్నారు. రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం చిన్న పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మెంబర్ సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు శోభ, పుష్పమ్మ, ప్రేమలత, రేణుక, రేఖ, ముజమ్మ, అంగన్వాడి హెల్పర్లు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. పలు ప్రాంతాలలో జరగబోయే శుభ కార్యక్రమాలు, బోనాల పండుగ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

## రేపటినుండి ఎఫ్ఎఫ్ఎస్ యాప్ అమలు

జిల్లా వ్యవసాయ అధికారి కవిత



**వికారాబాద్, ఆగస్టు 4(నినాదం ):** భారత ప్రభుత్వ రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయాలలో పారదర్శకత, సమర్థ మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన ఫ్రేమర్స్ ఫర్టిలైజర్ సేల్ యాప్‌ను వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల ఆరు నుండి అమలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.కవిత తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఈపోస్ మరియు ఎఫ్ బీ ఎ విధానాల ద్వారా ఎరువుల విక్రయాలు 5 ఆగస్టు 2026 సాయంత్రం 5. గంటల నుండి నిలిపివేయబడతాయి. అనంతరం వ్యవస్థ స్వయంచాలకంగా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌కు అప్‌గ్రేడ్ చేయబడుతుందన్నారు. 6.08.2026 నుండి అన్ని ఎరువుల విక్రయాలు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహించబడతాయని అన్నారు. యాప్ ద్వారా రైతులు తమ ఆధార్ ఆధారిత ధృవీకరణతో సులభంగా ఎరువులు పొందగలరు. ఈ వ్యవస్థ ద్వారా ఎరువుల లభ్యత, నిల్వలు, విక్రయాలు మరియు పంపిణీ పై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుంది. రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించి, ఎరువుల బుకింగ్‌లో సహకరించేందుకు జిల్లాలోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక సూచనలు జారీ చేయబడతాయని చెప్పారు. రైతులు ఎరువుల బుకింగ్ సంబంధిత సేవలను పొందడంలో వారికి మార్గనిర్దేశం చేయాలని కోరబడుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రతి ఎరువుల విక్రేత (ఫర్టిలైజర్ డీలర్) తమ దుకాణం వద్ద రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ వినియోగంపై సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను (వాలంటీర్స్) గుర్తించి అందుబాటులో ఉంచాలని సూచించబడిందని అన్నారు. ఈ స్వచ్ఛంద సేవకులు రైతులకు బుకింగ్ ప్రక్రియ, ధృవీకరణ మరియు ఎరువుల కొనుగోలు ప్రక్రియలో సహకారం అందిస్తారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రేతలు, వ్యవసాయ అధికారులు మరియు రైతులు నూతన వ్యవస్థ అమలులో పూర్తి సహకారం అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

## కొడంగల్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

- ఎర్రంపల్లి శ్రీనివాస్, కుమ్మరి రమేష్



**కొడంగల్, ఆగస్టు 04 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారంగా కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు కుమ్మరి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం తాను ముఖ్యమంత్రి అయ్యి మూడేళ్లు గడుస్తున్న కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకపోవడం సరికాదని, వెంటనే కొడంగల్ ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని హకీంపేటలో ఏర్పాటు చేయుటకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వినబడుతున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే ముఖ్యమంత్రి కొడంగల్ కు కేటాయించిన మెడికల్ నర్సింగ్ వెటర్నరీ కళాశాలలు మరియు కోసిగిటాయించిన ఇంజనీరింగ్, మహిళ డిగ్రీ కళాశాలలను హకీంపేటకు తరలించడం జరిగిందని, అందులో భాగంగానే మళ్లీ రెవెన్యూ డివిజన్ కూడా హకీంపేటనే చేస్తామంటే సరి కాదని హెచ్చరించారు. కొడంగల్ అభివృద్ధిలో భాగంగా ఏ మండలం కి కేటాయించిన అభివృద్ధి పనులను అదే మండలంలో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఎండి ఇంతియాజ్, అక్షయ్, గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా సర్పంచ్‌లందరికీ సహకరిస్తా..

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, ఆగస్టు 4(నినాదం ):** వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను ఎమ్మెల్యేనని, అభివృద్ధి కోసం సర్పంచులు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మోమిన్ పేట మండల కేంద్రంలో సర్పంచులు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాజకీయ నాయకులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వపథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు. మండల స్థాయి అధికారులు గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల వల్ల ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశలవారీగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, అందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. మండల కేంద్రంలో పాత ఆర్ఐ కార్యాలయము శిథిలావస్థలో ఉన్న , మీసేవ కేంద్రాన్ని, ఆధార్ కేంద్రాన్ని తక్షణమే, వేరే భవనంలో కి, మార్చాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రజల భద్రతకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను, కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్, మండల ప్రత్యేక అధికారి, సదానందం, పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, తహసీల్దార్ మునిరోద్దీన్, ఇన్చార్జి ఎంపీడీవో రాజ మల్లయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కోసిగి సురేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## రెహమత్ పాషాను సన్మానించిన కేటీఆర్



**వికారాబాద్, ఆగస్టు 4(నినాదం ):** దేశం కానీ దేశంలో కళ్ళ ముందు జరుగుతున్నది గోరకళి ఉగ్రదాడి జరుగుతున్న ఈ నేపథ్యంలో ప్రాణానాలను కాపాడుకోవడానికి యత్నించాల్సిన వ్యక్తి ప్రాణపాయస్థితిలో ఉన్నవారికి సహాయం చేయడానికి ఉప్రకమించాలంటే అందుకు గుండెధైర్యం కావాలి. ఈ సాహసం చేసింది వికారాబాద్ జిల్లా గాంధీ కాలానికి చెందిన రెహమాత్ పాషా కావడం జిల్లాకే గర్వకారణం మంటూ ఈ అరుదైన క్షణాలను స్థానిక మాజీ ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ ఆర్ తో మంగళవారం పంచుకున్నారు. వికారాబాద్ పట్టణం గాంధీ కాలానికి చెందిన రహేమత్ పాషా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అక్కడి ప్రజలను కాపాడి, ఆ దేశ ప్రశంసలు అందుకున్నాడు. అందుకుగాను ఆస్ట్రేలియా ప్రభుత్వం శాశ్వత పౌరసత్వంతో పాటు సొంత నివాసాన్ని కూడా బహూకరించడం ఇది దేశం గర్వించే విషయమని భావించారు. అయితే ఇంతటి ఘనత సాధించిన తెలంగాణ వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకమని ఆయన కేటీఆర్ దగ్గరకు తీసుకెళ్ళడంతో ఆయన పాషాను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వివరించారు. తెలంగాణ గర్వించాల్సిన వ్యక్తిని ప్రపంచం గౌరవించిందని ఇప్పుడు మనం కూడా గౌరవించాల్సిన సమయం ఆసన్నమైయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

## పేదరికం, సామాజిక వివక్షలే మానవ అక్రమ రవాణాకు కారణాలు

- స్పష్టీకరించిన హైదరాబాద్ వర్సిటీ ప్రొఫెసర్ అజైలియు నియుమై



**పటాన్చెరు, ఆగస్టు 04 (నినాదం):** పేదరికం, నిరుద్యోగం, లింగ అసమానత, సామాజిక వివక్షలను మానవ అక్రమ రవాణాకు ప్రధాన కారణాలుగా హైదరాబాదు విశ్వవిద్యాలయం, సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అజైలియు నియుమై అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'భారతదేశంలో మానవ అక్రమ రవాణాపై అంతర్ విభాగ పరిశోధన ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై మంగళవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. జీఎస్ హెచ్ఎస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నియుమై మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా యొక్క సంక్లిష్టమైన, బహుముఖ స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దీనిని ఒకే విజ్ఞాన శాస్త్ర దృక్కోణంతో అర్థం చేసుకోలేమని ఆమె స్పష్టీకరించారు. అక్రమ రవాణాకు ఆర్థిక, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక అంశాలలో మూలాలు ఉన్నాయని, అందువల్ల దీనికి సోషియాలజీ, చట్టం, ప్రజా విధానం, అర్థశాస్త్రం, ప్రజారోగ్యం, సాంకేతికతతో కూడిన అంతర్ విభాగ పరిశోధన విధానం అవసరమని చెప్పారు. అక్రమ రవాణా కేసులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, శిక్షా రేట్లు తక్కువగా ఉన్నాయని, దీనివల్ల చాలా మంది నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని డాక్టర్ నియుమై అన్నారు. ఆధునిక బానిసత్వాన్ని పోలిన రూపాలలో మానవ అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందన్నారు. వ్యవస్థీకృత నేర నెట్ వర్కులు ఈ రంగంలో పరిశోధనను ప్రత్యేకంగా సవాలుగా మారుస్తున్నాయని విచారం వెలిబుచ్చారు. అర్థవంతమైన క్షేత్రస్థాయి పని కోసం బాధితులతో నమ్మకాన్ని పెంచుకోవడం చాలా అవసరమని, అదే సమయంలో వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడంలో, బాధితులకు మద్దతు ఇవ్వడంలో సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ చేసిన కృషిని డాక్టర్ నియుమై ప్రత్యేకంగా గుర్తిస్తూ, ప్రజ్వల, చైతన్య మహిళా మండలి, మై ఛాయిసెస్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారాన్ని ఆమె ప్రశంసించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి బలహీన వర్గాల కోసం పటిష్టమైన విధానాలు, పునరావాస చర్యలు, ఆర్థిక సహాయం అవసరమని డాక్టర్ నియుమై నొక్కి చెప్పారు. బాధితులు సమాజంలో తిరిగి కలిసిపోవడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సామాజిక కళంకం తరచుగా తిరిగి అక్రమ రవాణాకు దారితీస్తుందని ఆమె ఆందోళన వెలిబుచ్చారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ నియుమై జవాబిస్తూ, విధాన రూపకర్తలకు సమాచారం అందించడం, భారతదేశాన్ని మానవ అక్రమ రవాణా రహితంగా మార్చడానికి సమర్థవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయడంలో తోడ్పడటమే తన పరిశోధన అంతిమ లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ వ్యాపారం తరువాత ప్రపంచంలో అత్యంత లాభదాయకమైన వ్యవస్థీకృత నేరాలలో మానవ అక్రమ రవాణా ఒకటి ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు, పరిశోధకులు, చట్ట అమలు సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. తొలుత, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ అతిథిని స్వాగతించగా, అదే విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రోమా భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

## ఘనంగా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం



**అల్వాల్, ఆగస్టు 4 (నినాదం):** అల్వాల్ నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పురుషోత్తంరెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఉమా, హై స్కూల్ కోఆర్డినేటర్ కిరణ్, హై స్కూల్ అకాడమిక్ డీన్ శైలజ, రజిత, ఈ ఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, మల్లికార్జున్ ఏవో, పీఈటీలువంశీకృష్ణ, అఖిల్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభమైంది, ప్రిన్సిపల్ ఉమా విద్యార్థి నాయకులకుతో ప్రమాణ స్వీకారం చేయించి వారి బాధ్యతలను వివరించారు. క్యాబినెట్ సభ్యులకు పాఠశాల క్రమశిక్షణ, పరిశుభ్రత, అభివృద్ధి, కోసం కృషి చేస్తామని క్యాబినెట్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు

## 65 ఏళ్ల విద్యా సేవకు నిదర్శనం

బ్లూ సఫైర్ జూబ్లీ వేడుకలకు సిద్ధమైన శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్
నేటి విద్యార్థులు సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి
రిటైర్డ్ కల్నల్ గౌరవ్ దత్తు







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం):** విద్యా రంగంలో 65 సంవత్సరాల విశిష్ట సేవలను పూర్తి చేసుకున్న శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఎస్ఎస్‌జీఐ) తన బ్లూ సఫైర్ జూబ్లీ (1961--2026) వేడుకలను ఘనంగా నిర్వహించింది. విద్యా నాణ్యత, విలువల ఆధారిత బోధన, నాయకత్వ వికాసం, సమాజ సేవలో ఆరు దశాబ్దాలకు పైగా అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రెసిడెంట్ ఆర్తి సంపతి తెలిపారు. ఈ చారిత్రాత్మక వేడుకల్లో దేశానికి సేవ, నాయకత్వం, యువతకు స్ఫూర్తినిచ్చే ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. భారత సైన్యంలో విశిష్ట సేవలందించిన కల్నల్ గౌరవ్ దత్తా (విరమణ పొందిన) ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "శివశివాని విద్యాసంస్థ నా జీవితంలో ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన ఆలయం అని గర్వంగా పేర్కొన్నారు. సైన్యంలో నేర్చుకున్న ధైర్యం, నాయకత్వం, క్రమశిక్షణకు ఇక్కడ పొందిన విలువలే బలమైన పునాది అన్నారు. నేటి విద్యార్థులు సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదలతో కూడిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అయన పేర్కొన్నారు. విద్యా సంస్థ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆరతి సంపతి మాట్లాడుతూ, గత 65 సంవత్సరాలుగా శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వేలాది మంది విద్యార్థులను విద్య, విలువలు, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్ది దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దిందని తెలిపారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత, వృత్తిపరమైన విద్య వరకు నాణ్యమైన విద్యను అందిస్తూ సంస్థ విశిష్ట గుర్తింపు పొందిందన్నారు. గత ఆరు దశాబ్దాలుగా శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థుల్లో విద్యా ప్రావీణ్యం, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, ఆవిష్కరణాత్మక దృక్పథం, సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూ వేలాది మంది విజయవంతమైన పూర్వ విద్యార్థులను సమాజానికి అందించిందన్నారు. విద్యా సంస్థ వైస్ ప్రెసిడెంట్ డా. శైలేష్ సంపతి మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ప్రపంచ స్థాయి విద్య, విలువలతో కూడిన నాయకత్వం, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తూ సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దేందుకు శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కట్టుబడి ఉందని వాపోయారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు సంస్థపై ఉంచిన అపారమైన విశ్వాసం, ఆదరణతో నేడు శివశివాని గ్రూప్ ఒకే క్యాంపస్‌లో రెండు డిగ్రీ కళాశాలలు, ఒక పాఠశాల, ఒక జూనియర్ కళాశాల (ఇంటర్), మేనేజ్‌మెంట్ విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కేజీ నుంచి పీహెచ్‌డీ వరకు సమగ్ర విద్యను అందిస్తున్న అరుదైన విద్యాసంస్థల్లో శివశివాని ఒకటిగా నిలిచిందని ఆయన సగర్వంగా వివరించారు. విద్యా సంస్థ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి మాట్లాడుతూ, 1961లో స్థాపితమైన శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ గత 65 సంవత్సరాలుగా ("లర్న్ టు సర్వ్, )నేర్చుకొని సేవ చేయండి అనే ఆదర్శ వాక్యంతో విద్యా సేవను అందిస్తోందని చెప్పారు. పాఠశాల విద్య నుంచి డిగ్రీ, పీజీ, మేనేజ్‌మెంట్, ఇతర వృత్తిపరమైన విద్యా కార్యక్రమాలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తూ, నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని తెలిపారు. "విద్య, విలువలు, సమాజ సేవ" అనే మూడు ప్రధాన సూత్రాలతో శివశివాని దేశంలోని ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందిందని ఆమె పేర్కొన్నారు. బ్లూ సఫైర్ జూబ్లీ వేడుకల్లో వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రముఖులు, విశిష్ట అతిథులు, పాల్గొని సంస్థ వ్యవస్థాపకుల దూరదృష్టిని స్మరించుకున్నారు. (సర్వింగ్ ది కేస్ అఫ్ ఎడ్యుకేషన్) విద్యా సేవే మా ధ్యేయం అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలు సంస్థ 65 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని ప్రతిబింబించాయి. 1961లో పాఠశాలగా స్థాపితమైన శివశివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఎస్ ఎస్ జి ఐ), నేడు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. పాఠశాల విద్య నుంచి డిగ్రీ, పీజీ, మేనేజ్‌మెంట్, ఇతర వృత్తిపరమైన విద్యా కార్యక్రమాల వరకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యా రంగంలో విశిష్ట సేవలను అందిస్తోంది. నేర్చుకొని సేవ చేయండి అనే ఆదర్శ వాక్యాన్ని మార్గదర్శకంగా తీసుకుని, విద్యా ప్రావీణ్యం, ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు సమాజ సేవా దృక్పథాన్ని విద్యార్థుల్లో పెంపొందిస్తూ భావి తరతరాలకు స్ఫూర్తినిస్తోంది. ప్రస్తుతం కిండర్ గార్టెన్ కేజీ నుంచి పీహెచ్‌డీ వరకు సమగ్ర విద్యా అవకాశాలను అందిస్తున్న అరుదైన విద్యాసంస్థల్లో శివశివాని ఒకటిగా పేరుగాంచింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన వృత్తి నిపుణులు, నైతిక విలువలతో కూడిన నాయకులు, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సంస్థ తన విద్యా సేవలను మరింత విస్తరించుకుంటూ సమాజాభివృద్ధికి విశిష్ట సేవలందిస్తోంది.



# వెల్లువెత్తిన అభిమానం

**ఘనంగా పింగళి జన్మదిన వేడుకలు**

**శివాలయంలో అన్నదాన కార్యక్రమం**

**గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ**





**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**
కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమంతో పాటు గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రమేష్ పింగిళి రాజకీయాలకతీతంగా అందరి ఆదరణ పొందిన జనరంజక నేత, అజాతశత్రువు అని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. 2001లో విలాసాగర్ గ్రామానికి యువ సర్పంచిగా, హమాలి కార్మిక సంఘం అధ్యక్షులుగా, ఆర్టీసీ డిపో యూనియన్ అధ్యక్షులుగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కార్మికుల సమస్యలను, రైతాంగ సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేశారని పేర్కొన్నారు. వ్యాపార వర్గాలకు ,కార్మికులకు, రైతులకు మధ్య వారధిగా పనిచేసిన గొప్ప నాయకుడు రమేష్ అని వెల్లడించారు. యువతకు ఆదర్శంగా, పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ.. "అన్నా అంటే నేను ఉన్నాను" అంటూ భుజం తట్టి ముందుకు నడిపిన నాయకుడు రమేష్ అని, ఆయన మరెన్నో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో గొప్ప పదవులను పొంది కార్మిక కర్షక యువత కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి, యూత్ నాయకులు జెకె జోడు కుమారస్వామి, వొల్లాల శ్రీకాంత్ గౌడ్, పింగిలి మహేష్, పాత రాజేష్, రాకేష్, మహేష్, అభి, సురేష్, రావుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**"పింగిళి" ని ఆశీర్వదించిన హరీష్ రావు**
పింగిలి రమేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ పుట్టినరోజు విషయం తెలుసుకున్న హరీష్ రావు ఆయనను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా హరీష్ రావు ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## అందరి భాగస్వామ్యంతోనే
# ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం

**బాల వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**
గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ పేర్కొన్నట్లుగా, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే గ్రామంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు.మంగళవారం వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో 'ఆదర్శ గ్రామం– ఆవశ్యకత' అంశంపై మినీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి, సమిష్టి నిర్ణయాలు మరియు ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ–సారయ్య మాట్లాడుతూ, బాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం సువర్ణావకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, గ్రామ ఉపసర్పంచ్ మడ్డి మహేష్, కారోబార్ పల్లెర్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు సాయి కిరణ్, ధనలక్ష్మి , సతీష్, ప్రవీణ్, టోనీ రాజు, వెంకటస్వామి, సుజాత, కృష్ణవేణి, అనూష, ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికలో
# పూర్తి పారదర్శకత పాటించాలి

**వార్డుల వారీగా సమగ్ర సర్వేతో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం.. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం)**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ప్రతి దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ఆధారంగానే నిర్ణయం తీసుకోవాలని, సరైన కారణం లేకుండా ఏ దరఖాస్తును తిరస్కరించవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, నిష్పాక్షికంగా లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్, కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తమ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు, క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి రమేష్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**
కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలను జమ్మికుంట లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లారీ అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి ఉపాధ్యక్షులు వజ్జపల్లి శ్రీనివాస్ పాలక మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొని పుట్టిన రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిస్వార్థ రాజకీయ నాయకుడిగా కార్మికుల పక్షపాతిగా పేరుపొందిన రమేష్ జన్మదిన వేడుకలను మా అసోసియేషన్ లో జరుపుకోవడం సంతోషంగా ఉందని పింగళి రమేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

# జమ్మికుంటలో ఘనంగా శ్రీరామ కలశ శోభాయాత్ర



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**
త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి యొక్క 70 వ తిరు నక్షత్ర ప్రయుక్త (పుట్టినరోజు)సందర్భంగా జమ్మికుంటలో శ్రీరామ హృదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ నికి కలశాన్ని భక్తులు శోభా యాత్ర గా తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు కలశానికి అర్చనలు నిర్వహించారు. భక్తులు కలశానికి బియ్యం సమర్పించారు. అభయాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు నిర్వహించగా భక్తుల అభిషేకం చేశారు. రామనామ స్మరణతో భక్తులు తన్మయం చెందారు. తమలపాకుల అర్చన నిర్వహించారు. వికాస తరంగిణి ప్రతినిధులు రాజిరెడ్డి, ప్రభాకర్ రావు, సమ్మయ్య, ఎదులాపురం వెంకటేశ్వర్లు, వీరన్న,పుల్లూరి శ్రీనివాస్, పి.సమ్మా రావు, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస విద్యాలయంలో
# విద్యార్థిపై ఉపాధ్యాయుడి దాడి



**పట్టణంలో తీవ్ర కలకలం!.. విద్యా సంస్థ యజమాన్యం కప్పిపుచ్చే యత్నం?**

**బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**జమ్మికుంట, ఆగస్టు 4: (నినాదం)**
జమ్మికుంట మండల పరిధిలోని కేశాపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో గురుశిష్యుల బంధానికి కళంకం తెచ్చే ఘోర ఉదంతం చోటు చేసుకుంది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిపై ఓ ఉపాధ్యాయుడు అమానుషంగా చెయ్యి చేసుకుని, అత్యంత దురుసుగా ప్రవర్తించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన జమ్మికుంట పట్టణ వ్యాప్తంగా ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

**నిజాలను కప్పిపుచ్చే యత్నం:**
విద్యార్థిపై దాడి జరిగిన ఈ తీవ్రమైన ఘటనను బయటకు రానివ్వకుండా విద్యా సంస్థ యాజమాన్యం గోప్యంగా ఉంచుతూ, విషయం తొక్కేసేందుకు ప్రయత్నించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల భద్రతను పర్యవేక్షించాల్సిన యాజమాన్యమే ఈ ఘటనను కప్పిపుచ్చేందుకు చూడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దారుణ ఉదంతంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, స్థానిక పోలీసులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని బాధితుడి కుటుంబ సభ్యులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఉపాధ్యాయుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధితుడికి తగిన న్యాయం అందించడంతో పాటు విద్యాసంస్థలో పూర్తి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**విద్యార్థి సంఘాల ధర్నా..**
కాగా ఈ విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల వద్దకు చేరుకొని బాలుడికి న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి మంతెన హేమలత ఘటనస్థలికి చేరుకొని ఇరుపక్షాలను సముదాయించి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘ నాయకులు తమ ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఏబీవీపీ నాయకులు ఆదిత్య గట్టు సాయిరాం టిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ హాస్టల్ విద్యార్థుల మృతి..
# జగిత్యాలలో ఉద్రిక్తత

**కుటుంబ సభ్యుల ధర్నా.. హామీ ఇచ్చే వరకు మృతదేహాలు తీసుకోమంటూ స్పష్టం**





**జగిత్యాల ప్రతినిధి...ఆగస్టు 4 (నినాదం)**
మల్యాల బీసీ హాస్టల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జగిత్యాల పట్టణంలోని టీఆర్ నగర్‌లో మృత విద్యార్థుల కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు మంగళవారం ధర్నాకు దిగారు. తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకోకముందే పోస్టుమార్టం నిర్వహించారని ఆరోపిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే వరకు మృతదేహాలను స్వీకరించబోమని కుటుంబ సభ్యులు తేల్చిచెప్పారు. మంత్రి స్వయంగా ఘటన స్థలానికి వచ్చి బాధిత కుటుంబాలతో మాట్లాడాలని, జరిగిన ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అధికారుల వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ధర్నాతో టీఆర్ నగర్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచే ప్రయత్నం చేశారు. అధికారులు కుటుంబ సభ్యులతో చర్చలు జరిపి పరిస్థితిని సద్దుమణిగించే ప్రయత్నాలు చేశారు.



# మత్స్యకారుల సంక్షేమానికి రూ.116 కోట్లు విడుదల చేయడం హర్షణీయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డా. వాకాటి శ్రీహరికి మత్స్యకారుల తరఫున కృతజ్ఞతలు**

**తెలంగాణ ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మాల కనకయ్య ముదిరాజ్**

**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం )**
మత్స్యకారుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.116 కోట్లు విడుదల చేయడాన్ని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మాల కనకయ్య ముదిరాజ్ స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ చొరవతో ఈ నిధులు విడుదల కావడం మత్స్యకార కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని మత్స్యకారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డా. వాకాటి శ్రీహరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం కరీంనగర్‌లోని గీతాభవన్ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డా. వాకాటి శ్రీహరి ముదిరాజ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, ప్రభుత్వ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గట్టు శ్రీధర్ ముదిరాజ్, శిల్లా పరశురాములు ముదిరాజ్, మల్లేశం ముదిరాజ్, అయిత రవేణి కొమురయ్య ముదిరాజ్, రాజ్ ముదిరాజ్, యామరాజు ముదిరాజ్, శ్రావణ్ ముదిరాజ్, గుండా మల్లేశం ముదిరాజ్, భూతగడ్డ వెంకటి ముదిరాజ్, గుండా వెంకటి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# థింసా నృత్యానికి గిన్నిస్ ప్రపంచ రికార్డు

**గిరిజన సంస్కృతికి ప్రపంచ గుర్తింపు దక్కడం గర్వకారణమని నాయకుల హర్షం**

**కరీంనగర్‌లో బీజేపీ ఎస్టీ మోర్చా సంబరాలు**

**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం)**
ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం సందర్భంగా 13 వేల మంది గిరిజనులతో నిర్వహించిన థింసా నృత్యం గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో కరీంనగర్‌లో బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేస్తూ గిరిజన కళలకు ప్రపంచస్థాయిలో లభించిన గుర్తింపుపై ఆనందం వ్యక్తం చేశారు.ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ వేదికపై గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వ చొరవతో థింసా నృత్యానికి గిన్నిస్ ప్రపంచ రికార్డు లభించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మి ప్రకాష్, పెద్దపల్లి జితేందర్, మీడియా ఇన్‌చార్జి కటకం లోకేష్, సామాజిక మాధ్యమాల పార్లమెంట్ కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంఘ నరేష్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు శ్రీకాంత్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్ట రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో
# భద్రతా సిబ్బందిదే ఇష్టారాజ్యం?




**విధులకు మించి కార్యాలయ పనుల్లో జోక్యం... పూర్తి స్థాయి అధికారుల కొరతతో పర్యవేక్షణ లోపించిందనే ఆరోపణలు**

**సెక్యూరిటీ సిబ్బంది సర్వర్ రూమ్‌లో లైసెన్సు కార్డ్స్ ప్రింటింగ్ తీస్తున్న వైనం**



**కరీంనగర్, ఆగస్టు 4 (నినాదం )**
కరీంనగర్ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో భద్రతా సిబ్బంది తమ విధులను దాటి కార్యాలయ పనుల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన ద్వారం, కౌంటర్ల వద్ద భద్రత కల్పించాల్సిన సిబ్బంది, నిత్య పరిపాలనా వ్యవహారాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయంలో ఉన్న నలుగురు భద్రతా సిబ్బంది దరఖాస్తుల దస్త్రాలు నిర్వహించడం, కౌంటర్ల వద్ద పనులు చేయడం, ఉద్యోగుల స్థానాల్లో కూర్చొని ఏజెంట్ల మాదిరిగా వ్యవహరించడం సాధారణ మైందని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు రవాణా ఏజెంట్ల ప్రవేశాన్ని నియంత్రించినప్పటికీ, ఇక్కడ దిగువస్థాయి సిబ్బందే ఏజెంట్ల పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సర్వర్ గదిలో విధులు నిర్వహించే డేటాబేస్ నిర్వాహకుడు, నెట్‌వర్క్ ఇంజనీర్ చేయాల్సిన డ్రైవింగ్ లైసెన్సుల పునరుద్ధరణ, కొత్త లైసెన్సులు, వాహన నమోదు కార్డుల ముద్రణ వంటి పనుల్లో కూడా భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాలపై జిల్లా రవాణా అధికారి, పరిపాలన అధికారి, మోటారు వాహనాల తనిఖీ అధికారులు స్పందించడం లేదని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.ఉమ్మడి జిల్లాకు పూర్తి స్థాయి ఉప రవాణా కమిషనర్ లేకపోవడంతో ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా ఉప రవాణా కమిషనర్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన వారంలో రెండు రోజులు మాత్రమే కరీంనగర్‌కు రావడంతో కార్యాలయంలో జరిగే వ్యవహారాలపై సమర్థవంతమైన పర్యవేక్షణ లేదని పేర్కొంటున్నారు.కార్యాలయంలో భద్రతా సిబ్బంది తమ విధులకే పరిమితమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తి స్థాయి అధికారిని నియమించి పరిపాలనను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్**

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం)**



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులు డిగ్రీ దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ – 2 ద్వారా ఈ నెల –11వరకు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోగలరన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరెందుకు వచ్చిన మరో మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నామన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ , డిజిటల్ లైబ్రరీ, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ లు, డిజిటల్ తరగతులు వంటి మెరుగైనా వసతులను ఉన్నాయన్నారు. గత విద్యాసంవత్సరంలో కళాశాలలో 42 మంది విద్యార్థులు వివిధ కంపెనీనీలలో ఉద్యోగాలు సాధించారని, మరో 40 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాల శిక్షణకు ఎంపికైయ్యారని పెర్కొన్నారు.అలాగే మరో పది మంది విద్యార్థులు కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో పీజీ సీట్లు సాధించడం చాలసంతోషకరమైన విషయమన్నారు.ఈ కళాశాలలో నూతన కోర్సు బీకాం(రిటైల్ ఆపరేషన్) తో పాటు బి ఏ, బీకాం, బీఎస్సీ లలో కంప్యూటర్ కోర్సులు, ఆఫీస్ మేనేజ్మెంట్, డైరీ సైన్స్, క్రాప్ ప్రొడక్షన్ వంటి ఉపాధి కల్పించే మంచి కోర్సులు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్ కై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- రీ-సర్వే షెడ్యూల్‌ను ముందస్తుగా రైతులకు తెలియజేయాలి
- హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవి



**హనుమకొండ, ఆగస్టు 4, (నినాదం):** భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి సర్వేయర్లను ఆదేశించారు. మంగళవారం హనుమ కొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామంలో భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలోకొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను ఇన్‌చార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఎకరాల భూమికి రీ-సర్వే పూర్తయిందని, రోజువారీగా ఎంత విస్తీర్ణంలో సర్వే నిర్వహిస్తున్నారని, ఎన్ని రోవర్ పరికరాలతో సర్వే చేపడుతున్నారని సర్వేయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి రీ-సర్వే ప్రక్రియ, పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం గ్రామంలో రెండు సర్వే బృందాలు రీ-సర్వే పనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 75 ఎకరాల భూమిని రీ-సర్వే చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. సర్వే ప్రారంభానికి ముందే కార్యాచరణ రూపొందించి, ఆయా ప్రాంతాల రైతులకు తేదీలు, సమయాలపై ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. రైతుల సమన్వయంతో, నిర్దేశిత లక్ష్యాల ప్రకారం ప్రతిరోజూ రీ-సర్వే చేపడితే ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయడంసాధ్యమవుతుందని పేర్కొన్నారు. సర్వే పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ-సర్వే నిర్వహించాలనిఅధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో భూములు కొలతల శాఖ సహాయ సంచాలకులు నూర్ సింగ్, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, సర్వేయర్ సూరజ్ కుమార్, జీపీవో శ్రీకాంత్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల భద్రత మరింత బలోపేతం

- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగరాజు



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 04(నినాదం ):** ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఎస్‌బిఐ ఎస్జిఎస్పి (స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ) కింద జీతాలు పొందుతున్న ఉద్యోగులకు రూ. 3.31 కోట్ల వరకు ఉచిత బీమా రక్షణతో పాటు ప్రత్యేక బ్యాంకింగ్ సదుపాయాలు లభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనేక ప్రయోజనాలు ఉన్నట్లు వివరించారు. పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (పిఏఐ ) ద్వారా విధి నిర్వహణలో లేదా సెలవులో ఉన్నప్పుడైనా ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో (పాము కాటుతో మరణించినా) రూ. 1 కోటి వరకు బీమా రక్షణ లభిస్తుందన్నారు. గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి ఉద్యోగికి రూ. 10.00 లక్షల వరకు ఉచిత టర్మ్ ఇన్సూరెన్స్, వైకల్య బీమా (డిసబిలిటీ కవర్ ) చేయించుకుంటే పూర్తి శాశ్వత వైకల్యం (పీటీడీ) ఏర్పడితే రూ. 1 కోటి వరకు పాక్షిక శాశ్వత వైకల్యం (పిపిడి) కి రూ. 80 లక్షల వరకు, దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాల సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో ఎయిర్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (ఏఏఐ ) కింద రూ. 1.60 కోట్ల వరకు బీమా రక్షణ పొందవచ్చని వివరించారు. అంతేకాకుండా పర్సనల్ లోన్స్, హోమ్ లోన్స్, కార్ లోన్స్ తదితర రుణాలు అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో అందుబాటులో ఉంటాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎల్‌డిఎం నాగరాజు కోరారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఎస్‌బిఐ బ్యాంకులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## రైతులను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**రైతు సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం**



**కోదాడ,ఆగస్టు 4(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వరైతు వ్యతిరేక విధానాలతో తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రాప్ లోన్ల రెన్యూవల్‌లో బ్యాంకులు రైతులను వేధిస్తున్నాయని, పూర్తి బకాయిలు చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తున్నాయని ఆరోపించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లో-వోల్టేజ్‌తో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. మార్క్‌ఫెడ్ ఎరువుల రవాణా రాయితీ (ఖీూా) రద్దుతో రైతులపై అదనపు భారం పడుతోందని, ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్‌కు అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్రాప్ లోన్లు, సాగునీరు, నాణ్యమైన విద్యుత్, ఎరువుల సరఫరాపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బట్టి గారు.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములైన ఉద్యోగులను భారంగా చూడొద్దని హితవు
- కోదాడలో మాజీ ఎమ్మెల్యే బొల్లంతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి



**కోదాడ,ఆగస్టు 4(నినాదం):** ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన, అందాల పోటీలు ఫుట్బాల్ మ్యాచ్లకు లక్షల కోట్ల నిధులు ఉంటాయి కానీ ఉద్యోగస్తుల పెండింగ్ డీఏలు, పిఆర్సి అమలకు, పాత పెన్షన్ విధానం అమలుకు నిధులు లేకపోవడం విచారకరమని... ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఉట్టి మాటలు కట్టిపెట్టి ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని బీ ఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు... మంగళవారం కోదాడలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసిన ఉద్యోగులు నేడు తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కటం బాధాకరమన్నారు. ఈ ఏడాది జూలై తో కలిపి ఆరు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. పిఆర్సి పై స్పష్టత ఇచ్చి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బకాయిలు పెన్షన్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఉద్యోగుల జీతాల నుండి 1.5% ఈ హెచ్ ఎస్ కోత విధించినప్పటికీ వైద్య సేవలు అందించకపోవడం శోచనీయమన్నారు. కలెక్టరేట్ల వద్ద ఉద్యోగులు ధర్నా చేసిన పరిస్థితిలో రెండు నెలల క్రితం ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. 317 జీవో రద్దు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి సామాజిక భద్రత కల్పించాలన్నారు.. అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో నిరుద్యోగులకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ అమలుకు నోచుకోలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు.. ఇతర రాష్ట్రాలలో ప్రచారానికి చెక్కర్లు కొట్టేందుకు హెలికాప్టర్ కు నిధులు ఉంటాయి కానీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిధులు ఎందుకు లేవని ప్రశ్నించారు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దేశంలోనే ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. ఉద్యోగులు రాష్ట్రనిర్మాణంలో భాగస్వాములను ఏనుగుల ప్రభుత్వానికి హితవు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కెనయీమ్ కౌన్సిలర్ చీమ నరేష్ మాజీ పట్టణ అధ్యక్షుడు కె బాబు గట్ల కోటేశ్వరరావు ఉపేందర్ గౌడ్ కరీముల్లా బాబా చలిగంటివెంకట్ పాల్గొన్నారు.

## పోలీసు కొలువుకు ఉచిత శిక్షణ

- భూపాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ కోచింగ్
- ఆగస్టు 15 వరకు నమోదు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 4 (నినాదం):** రాష్ట్రంలో పోలీసు శాఖ, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖ తదితర విభాగాల్లో 7,112 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాలు సాధించే అవకా శాలను కల్పించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు చెందిన యువతకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అర్హత కలిగిన ఫిజికల్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కోచింగ్‌లో ఉచిత వసతి, తరగతి బోధన, శారీరక శిక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. పోలీసు ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువకులు, యువతులు ఆగస్టు 4 నుంచి 15వ తేదీ వరకు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం, ఇతర పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, “పోలీసు ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో శ్రమించి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి” అని పిలుపునిచ్చారు.

# అక్రమాలకు పాల్పడిన ఎస్ఓలపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టం కార్యకర్త రామకృష్ణ
- జిల్లా విద్యాశాఖధికారికి ఫిర్యాదు



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 04(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నా కేజీబీవీ పాఠశాలల్లో మిగిలిన బడ్జెట్ లో అక్రమాలకు పాల్పడిన స్పెషల్ ఆఫీసర్స్(ఎస్ఓ)ల పై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త కుసుమ రామకృష్ణ కోరారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేజీబివి పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఇదే అదునుగా భావించి కేజీబీవీ ఎస్ఓలు అప్పటి ఫైనాన్సియల్ అకౌటింగ్ ఆఫీసర్ తో కుమ్మకై వివిధ రకాల బిల్లులు పెట్టారని తెలిపారు. అట్టి బిల్లులకీ సంబందిచిన పిపిఏలు వారి బంధువులు, వారికి తెలిసిన వారిపై, పాఠశాల అకౌంటెంట్ పై బిల్లులు చేసి లక్షలాది రూపాయలు తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. కేజీబీవీలో అన్ స్పెంట్ బడ్జెట్ పై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా సమాచారం అందిచడంలో తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై తనకు ఉన్న అవగాహనతో పూర్తి సమాచారం తీసుకోగా లక్షలాది రూపాయల అక్రమాలు బయటకు వచ్చాయని రామకృష్ణ తెలిపారు. పాఠశాలకు సంబందించిన బీరువాలు, టేబుల్స్, ఛైర్స్ వివిధ రకాల వస్తువులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నప్పటికీ మన జిల్లా కేజీబీవీ ఎస్ఓలు హైదరాబాద్ లో ఉన్నా షాప్ ల వారితో ఒప్పందం కుదుర్చుకొని ఎక్కువ ధరలకు నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసి షాప్ వారి పేరు మీద పిపిఏలు చేసి వారి వద్ద నుండి కమిషన్స్ తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి కేజీబీవీ ఎస్ఓల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓకి విజ్ఞప్తి చేసినట్లు రామకృష్ణ తెలిపారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

**సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య**



**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 04 (నినాదం ):** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మఠంపల్లి సెక్టర్--4లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏసు మల్ల వీరలక్ష్మి--పాపయ్య పాల్గొని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించి శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు, సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని, అనంతరం పౌష్టికాహారాన్ని కూడా సరైన సమయంలో అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషణతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణ, రాములమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, వీరజాణికి, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూ రీ సర్వే ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం):** భూ- రీ సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామ శివారు భూములు, గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ భూములు, రైతుల పట్టా భూములు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే పురోగతిని పరిశీలించారు. అత్యాధునిక శాటిలైట్ రోవర్ సాంకేతికతతో గ్రామంలోని ప్రతి భూమిని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీ-సర్వే చేస్తున్నామని కలెక్టర్ రైతులతో తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ ( ఎల్ పి ఎన్) కేటాయించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీ-సర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామంలోని రైతులందరూ ఈ సర్వేను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలు, ఆధారాలతో సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే పరిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ స్వప్న, ఉప సర్పంచ్ వెంకటేష్,సంబంధిత అధికారులు, గ్రామ రైతులు ఉన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం):** మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ లోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో సంక్షేమ,పోలీస్,ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ మెగా ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలు, డిజిటల్ , డ్రగ్స్, మద్యం, సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు. ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీనికి వ్యవస్థతో పాటు, ప్రతిఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు. యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుం దని తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం ప్రభావితమవుతాయని అన్నారు. ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తునదని అన్నారు. ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, డ్రగ్స్ తీసుకొమ్మని బలవంత పెట్టినా, అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు. ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు. గత మే లో జరిగిన " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి దాన్ని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని ,అలాగే ఎన్ జికళాశాల ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి విభాగాలను ఆయన అభినందించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు పోలీస్ సూపరింటీండెంట్ రమేష్ విద్యార్థులచే "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, బ్రహ్మకు మారి రాజయోగి ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ నగేష్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, శ్రీధర్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కుమారి మోనిక, ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ సిహెచ్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్ ఉన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లుగా త్రిపురవరం యువకులు ఎంపిక



**కోదాడ, ఆగస్టు 4(నినాదం):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి ఎస్ ఆర్టి సి)లో డ్రైవర్లుగా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తుది ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన తిరుమల శ్రీకాంత్, చిట్యాల గురుమూర్తి, బత్తుల కరుణాకర్ రాష్ట్రస్థాయి ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబర్చి ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగాలను సాధించారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో త్రిపురవరం గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. వారి కృషి, పట్టుదలను గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ యువతకు వీరు ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన యువకులకు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# బుద్ధవనం కూడలి తొలగింపుపై ఉద్రిక్తత..

**బీఆర్ఎస్, దళిత సంఘాల ధర్నా**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం ):** నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న బుద్ధవనం కూడలి వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హయాంలో ప్రధాన రహదారుల విస్తరణలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి బుద్ధవనాన్ని అభివృద్ధి చేశారు. పూల తోటలు, అలంకరణలు, విద్యుత్ దీపాలు, కృత్రిమ జలపాతంతో ఈ ప్రాంతం నగరంలోని ఆకర్షణీయమైన ప్రదేశంగా మారి సెలవు రోజుల్లో కుటుంబాలతో వచ్చిన ప్రజలు సందర్శించేవారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించి కూడలిని తొలగించే ప్రయత్నం చేయడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు అడ్డుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, స్థానిక మంత్రి తమ అనుచరుల భూములకు అనుకూలంగా రింగ్ రోడ్డు పేరుతో నగరంలోని పలువురు ప్లాట్ల యజమానులకు నష్టం కలిగే విధంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎలాంటి నష్టం జరిగినా సహించబోమని హెచ్చరించారు. వెంటనే తొలగించిన శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని, ధ్వంసమైన బేస్‌మెంట్‌ను యథాతథంగా పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలీసులు అధికారులతో చర్చించి కాంట్రాక్టర్ ద్వారా తొలగించిన శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయించారు. ధ్వంసమైన బేస్‌మెంట్‌ను కూడా కాంక్రీటుతో పునర్నిర్మించారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకటయ్య, పెరిక కరణ్ జయరాజ్, సీపీఎం నాయకుడు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకుడు బకరం శ్రీనివాస్, బీసీ సంఘం నాయకుడు అయితగోని జనార్ధన్, మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, బీపంగి యాదయ్య, కదారి యాదయ్య, బొజ్జ దేవయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా పారిశ్రామిక ప్రగతిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**హన్మకొండ,ఆగస్టు4, (నినాదం):** వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. పీఎం గతిశక్తి, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్, ఇతర కేంద్ర పథకాల కింద వరంగల్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఉందా? ఉంటే ఏయే ప్రాజెక్టులు మంజూరయ్యాయి? వాటి ద్వారా జిల్లాకు ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ జిల్లాలో కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు సుమారు రూ 7,843 కోట్ల వ్యయంతో 447 కిలోమీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, రూ 6,133 కోట్ల వ్యయంతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అలాగే పీఎం మిత్ర పథకం కింద 1,327 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న బ్రౌన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్‌కు సుమారు రూ 1,696 కోట్ల వ్యయం కేటాయించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధికి సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న ప్రాజెక్టుల పై స్పష్టత కోరినట్లు ఆమె వెల్లడించారు. రైల్వే, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధిఅవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఎంపీ తెలిపారు. అలాగే వరంగల్‌కు మంజూరైన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా కేంద్రంపై నిరంతరం ఒత్తిడితీసుకువస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని ఎంపీ కావ్య పేర్కొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఎన్‌ఎస్‌ఎస్–ఈకో క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్), ఈకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వనమహోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీఎఫ్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ డా. ఎ. అప్పయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, జీవ వైవిధ్యాన్ని కాపాడుతూ వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి అధ్యక్షత వహిస్తూ వనమహోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల ప్రాంగణాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దేందుకు ఎన్‌ఎస్‌ఎస్, ఈకో క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తుడూరు దత్తాత్రేయ, ఈకో క్లబ్ కోఆర్డినేటర్ డా. దేవేందర్ రెడ్డి వీరమల్ల కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు మొక్కలు




నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ, డీఆర్వో డి. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. లక్ష్మీనరసింహం, డా. ఈ. శారద, డి. జనార్ధన్‌తో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## కన్నెపల్లిలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామంలో వన మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడటంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని ఆమె తెలిపారు. గ్రామస్థులు ఉత్సాహంగా మొక్కలను స్వీకరించి వాటి సంరక్షణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్లె సమతరాజు, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, మోర్లె వనిత గంగారం, పంచాయతీ కార్యదర్శి తొడుపునూరి సాయికృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల విధ్వంసం..

**రాధాకృష్ణ రైస్‌మిల్ ప్రహరీ కూలి రూ.7 లక్షలకు పైగా నష్టం**

**ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని బాధితుడి విజ్ఞప్తి**



**సుల్తానాబాద్, ఆగస్టు 4 (నినాదం):** సుల్తానాబాద్ మండలం సుగ్లంపల్లి శివారులోని రాధాకృష్ణ రైస్ మిల్ కు గత వారం రోజులుగా కు రుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలు తీవ్ర నష్టాన్ని మి గిల్చాయి. భారీ వర్షాల ధాటికి రైస్‌మిల్ ప్రహరీ గో డ ఒక్కసారిగా కుప్పకూలడంతో సుమారు రూ. 7 లక్షలకు పైగా ఆస్తి నష్టంసంభవించినట్లు రాధాకృ ష్ణ రైస్‌మిల్ యజమాని తెలిపారు. ప్రహరీ గోడ కూ లిపోవడంతో మిల్ ప్రాంగణంలోని పలు నిర్మాణా లు, సామగ్రి దెబ్బతిన్నాయని, భారీ వర్షాల కారణం గా రైస్‌మిల్లుల నిర్వహణే కష్టసాధ్యంగా మారింద ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరుస వర్షాల తో మిల్లు యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే సంఘ టన స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని, బాధిత రైస్‌మిల్‌కు తక్షణ ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరా రు. స్థానికులు కూడా అధికారులు స్పందించి బా ధితుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా 2377 మొబైల్ ఫోన్ల రికవరీ

**నిర్మల ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం) :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను CEIR (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా గుర్తించి రికవరీ చేయడంలో నిర్మల్ జిల్లా పోలీసులు సత్ఫలితాలు సాధిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా రికవరీ చేసిన సుమారు రూ. 12 లక్షల 88 వేల విలువైన 112 సెల్ ఫోన్లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బాధితులకు అందజేశారు. CEIR పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ జిల్లా పరిధిలో ఇప్పటివరకు మొత్తం 2377 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత జీవన విధానంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకమైన పరికరంగా మారిందని, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైనా వెంటనే జజు×= పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. బాధితులు స్వయంగా CEIR పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని, లేదా మొబైల్ ఫోన్‌కు సంబంధించిన వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలతో సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. జజు×= ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేయడంతో పాటు సాంకేతిక ఆధారాలతో గుర్తించి రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, బస్సులు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రజలు తమ మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రద్దీ సమయంలో మొబైల్ ఫోన్లు చోరీకి గురయ్యే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే ముందు బిల్లు, ×వీజు× నంబర్,




ఫోన్ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సరైన ధ్రువీకరణ లేకుండా లేదా అనుమానాస్పదంగా విక్రయిస్తున్న మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయవద్దని ప్రజలకు సూచించారు. పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు జజు×= సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. మొబైల్ ఫోన్ల రికవరీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కృషి చేసిన ఐటీ కోర్ సిబ్బంది, సంబంధిత పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐత రాజ్ పల్లిలో తల్లిపాల దినోత్సవ వేడుకలు

**"అంగన్వాడీ సేవలే బంగారు భవిష్యత్తుకు బాటలు**

**చిన్నారుల చిరునవ్వుల్లో సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ సందేశం!"**

**సుల్తానాబాద్, ఆగస్టు 4 (నినాదం):** తల్లిపాల దినోత్సవాన్ని పురస్కరించుకుని సు ల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ–2 కేంద్రంలో మంగళవారం అన్నప్రా సన, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా ని ర్వహించారు. చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన చేయించడంతో పాటు అక్షరాభ్యాసం నిర్వహించి విద్యారంభాన్ని శుభప్రదంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హా జరైన గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భి ణీలు, బాలింతలు,



చిన్నారులకు అందుతున్న సేవలు అభినందనీయ మని పేర్కొన్నారు. చిన్నా రుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలతో పాటు వా రి మేధో వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. తల్లులు, చి న్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ సేవలు కుటుంబాల సంక్షేమానికి ఎంతో ఉపయోగప డుతున్నాయని తెలిపారు. ప్రతి త ల్లిలు అంగన్వాడీ సేవలను



సద్వినియోగం చేసు కుని పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపా లని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చిన్నా రులకు ఆశీర్వచనాలు అందించి, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. కార్య క్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు మాధవి, శ్రీలత, ఆయా రజిత, సి.ఎ. రజిత, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగవ ప్రాంతాల

# రైతులకు సాగునీటి విడుదల

**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 4 ( నినాదం):** బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 100 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు.

వ్యవసాయా నికి సాగునీరు అత్యంత కీలకమైన నేపథ్యంలో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో దిగువ ప్రాంతాల్లోని వేల ఎకరాల పంటలకు సాగునీటి అందుబాటు మెరుగుపడి, రైతులు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.



అదేవిధంగా, స్వర్ణ ప్రాజెక్టు గేట్ల లీకేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రాజెక్టు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతుల అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో ఈ నీటి విడుదలను పెంచనున్నట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి విలాస్, జిలా దీజీవీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావు, బడి పోతన్న, వెంకటేష్, జౌళి గ్రామ సర్పంచ్ కొమ్ము సురేందర్, చెన్న రాజేశ్వర్, తిరుమల చారి, విజయ్, నారాయణ, కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు అనిల్, రైతులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం

**బెల్ట్ షాపులకు మంచి రామిలో శాశ్వతంగా 'నో ఎంట్రీ'**

**సర్పంచ్ ఉప్పు లక్ష్మి సంచలన నిర్ణయం**

**ఆరోగ్యకరమైన సమాజం.. మద్యం రహిత గ్రామమే లక్ష్యం**

**గ్రామపంచాయతీలో ఏకగ్రీవ తీర్మానం**





**సుల్తానాబాద్, ఆగస్టు4 (నినాదం):** సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంఅక్ర మ మద్యం విక్రయాలనిర్మూలనలో ఆదర్శంగా ని లిచే నిర్ణయం గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి తీసు కుంది. మండలంలోనే తొలిసారిగా గ్రామంలో ఎ లాంటి బెల్ట్ షాపులు నిర్వహించకుండా గ్రామపం చాయతీ సాధార ణ సమావేశంలో ఏకగ్రీవం గా తీర్మానం చేసి, అక్రమ మద్యం విక్రయాలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టాలని నిర్ణయించింది. గ్రామ స ర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స మావేశంలో గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మ హిళలు, యువత, కుటుంబాలపై పడుతున్న ప్రతికూల ప్రభావాన్ని సమగ్రంగా చర్చించారు. గ్రామం లో ప్రశాంత వాతా వరణం, కుటుంబ వ్యవస్థ పరి రక్షణ, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బెల్ట్ షాపులను పూర్తిగా ని షేధించాలని పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నేపథ్యంలో గ్రా మంలో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వ హిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి గ్రామపంచా యతీ కార్యదర్శి అధికారిక నోటీసు జారీ చేశారు. వెంటనే బెల్ట్ షాపు నిర్వహణ నిలిపివేయాలని, లే నిపక్షంలో తెలంగా ణ పంచాయతీ రాజ్ చట్టం––2018, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సె క్షన్––270, స్టేట్ ఎక్సైజ్ చట్టం సెక్షన్––34 ప్రకారం పోలీసుల సహకారంతో క్రిమినల్ కేసులు నమో దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అలాగే ఈ నోటీసు ప్రతులను సు ల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులు, స్థానిక పోలీసు అధికారు లు, మండల పంచాయతీ అధికారులకు సమాచారం నిమిత్తం పంపినట్లు పేర్కొన్నారు. గ్రా మంలో అక్రమ మద్యం విక్రయాలకు ఎలాంటి అ వకాశం ఇవ్వబోమని గ్రామపంచాయతీ స్పష్టం చే సింది. గ్రామంలో మద్యం అక్రమవిక్రయాల పై కఠిన వైఖరి అవలంబిస్తూ సర్పంచ్ ఉప్పు లక్ష్మి తీసుకు న్న ఈ నిర్ణయానికి మహిళలు, గ్రామ పెద్దలు, యు వత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన స మాజం, మద్యం రహిత గ్రామం లక్ష్యంగా తీసుకు న్న ఈ తీర్మానం మంచిరామిని మండలంలో ఆద ర్శ గ్రామంగా నిలబెడుతుందని, ఇతర గ్రామ పం చాయతీలకు కూడా స్ఫూర్తిగా మారుతుందని గ్రా మస్థులు అభిప్రాయపడుతున్నారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

**నిర్మల్ ప్రతినిధి/తానూర్, ఆగస్టు 04( నినాదం):** సర్పంచ్ లు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం తానూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగాఆయన మాట్లాడారు. సర్పంచ్ లు అధికారులు కలిసి సమన్వయంతో పని చేస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో పాటు గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ లు లేవనెత్తిన అంశాలను 45 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు తీతంగా సర్పంచ్ లకు




సహకరిస్తానని అన్నారు. సమావేశంలో అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో సర్పంచ్ లు ఎమ్మెల్యే సమక్షంలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# నీళ్ల కోసం నానా తంటాలు..!

**వర్షాకాలంలోనూ తాగునీటి కటకట**

**అమృత్ 2.0 పనులతో పైపుల విధ్వంసం**

**ముందుచూపులేని ము న్సిపాలిటీపై ప్రజల ఆగ్రహం**

**సుల్తానాబాద్, ఆగస్టు 4 (నినాదం):** సుల్తానాబాద్ మున్సి పాలిటీలో తాగునీటి స మస్య రోజురోజుకూ తీవ్రమవు తోంది. 15 వార్డుల్లో 25 వేలకుపైగా జనాభా నివసిస్తున్నప్పటికీ, ప్రజలకు సక్రమంగా మంచినీరు అందించడం ము న్సిపల్ అధికారులకు సవాల్‌గా మారింది. వర్షాకా లంలో కూడా తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడా ల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగి స్తోంది. మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథ కం కింద పైప్‌లైన్ విస్తరణ పనులు కొనసాగుతు న్నాయి. అయితే ఈ పను ల్లో పలు ప్రాంతాల్లో ఇ ప్పటికే ఉన్న తాగునీటి పైప్‌లైన్లు ధ్వంస మవు తుండటంతో నీటి సరఫరా పూర్తిగా దెబ్బతిం టోంది. మరోవైపు




రహదారులు తవ్వకాలతో అ ధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. చిన్నచిన్న లీకేజీలు, పైప్‌లైన్ ప గుళ్లు రోజుల తర బడి అలాగే ఉండిపోవడం, మ రమ్మత్తులు ఆలస్యంగా చేపట్టడం వల్ల ప్రతిరోజూ ఏదో ఒక వార్డులో నీటి సరఫరా నిలిచిపోతున్న ట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త రచూ పైప్‌లైన్లు దెబ్బతింటు న్నప్పటికీ శాశ్వత పరిష్కారానికి చర్యలు కనిపించకపోవడంపై ప్ర జలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు గడుస్తున్నా తాగునీటి సమస్యకు శాశ్వత పరి



ష్కారం చూపడంలో మున్సిపల్ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అ మృత్ 2.0 పనులు జరిగేట ప్పుడు మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో పైప్లాన్లు ధ్వం సం అవుతున్నాయని, ధ్వంసమైన పైప్‌లైన్లను తక్షణమే మరమ్మతు చేసి, మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రతి వార్డుకు అంతరాయం లేకుండా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## శునకాల బెడదతో

# వణుకుతున్న మంచిర్యాల

**చిన్నారులపై దాడులు**

**మేల్కొంటారా అధికారులు**

**కుక్కల బెడదకు చెక్ ఎప్పుడూ..?**



**మంచిర్యాల, ఆగస్టు 4 (నినాదం):** ఒకప్పుడు సాయంత్రం వేళ వీధుల్లో పిల్లల ఆటలతో కళకళలాడిన కాలనీలు... ఇప్పుడు కుక్కల అరుపులతో బిక్కుబిక్కుమంటున్నాయి. ఇంటి గుమ్మం దాటితే చాలు... ఎక్కడి నుంచో గుంపు లుగా వచ్చే వీధి కుక్కలు చిన్నా రులు, మహిళలు, వృద్ధులను వెంటాడుతుం డటంతో మంచి ర్యాల జిల్లాలో ప్రజలు తీవ్ర భయాం దోళనలకు గురవు తున్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా పంపేందుకు సాహసం చేయ లేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లోనే కాదు, పట్టపగలే కుక్కలు దాడులకు దిగు తుండటంతో ప్రజలు భయంతో వణికిపోతు న్నారు. జిల్లాలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ వాటి నియంత్రణపై సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి వీధిలో పదుల సంఖ్యలో శునకాలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయపెడుతున్నాయి. ప్రధాన రహదారులు, కాలనీలు, బజార్లు, బస్ స్టాండ్లు, పాఠశాలల పరిసరాల్లోనూ ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి.



**బయటకు వెళ్లాలంటే భయమే...**

ఉదయం ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, పనుల కోసం బయలుదేరే మహిళలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వాకింగ్‌కు వెళ్లే వృద్ధులు... ప్రతి ఒక్కరూ వీధి కుక్క లను చూసి భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాల వెంట పరుగులు తీస్తూ మొరగడం, పాదచారులపై ఒక్కసారిగా దాడి చేయడం, చేతిలో ఉన్న ఆహార సంచులను లాక్కోవడం వంటి ఘటనలు తరచూ జరుగుతు న్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్నిచోట్ల వాహనదారులు కుక్కలను తప్పించబోయి ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి.

**చిన్నారిపై దాడి..**

ఇటీవల మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీలో ఇంటి ముందు అమాయకంగా ఆడుకుంటున్న ఓ చిన్నారిపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. భయంతో చిన్నారి కేకలు వేయడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు పరుగెత్తుకుంటూ వచ్చి కాపాడారు. గాయపడిన చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర కలవరానికి గురిచేసింది. "ఇంటి ముందే పిల్లలు సురక్షితంగా ఆడుకోలేని పరిస్థితి రావడం బాధాకరం" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చర్యలు ఎప్పుడు?**

ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీధి కుక్కలను పట్టుకోవడం, జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడం, వ్యర్థాల పారవేతపై కఠిన నిబంధనలు అమలు చేయడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే చిన్నారులు, మహిళలు, వృద్ధుల ప్రాణాలకు ముప్పు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# ములుగు అభివృద్ధికి అహర్నిశలు కృషి

**వైద్యం.. విద్య.. పర్యాటకం..**
**మహిళా సంక్షేమానికి పెద్దపీట**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**
**రామప్ప, మేడారం, ఏటూరునాగారం, ములుగు, వెంకటాపూర్‌లో విస్తృత పర్యటనలో మంత్రి సీతక్క**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 4 (నినాదం):** ములుగు జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు వేగం తీసుకొచ్చారు. వైద్యం, విద్య, పర్యాటకం, మహిళా సాధికారత, ప్రజారోగ్యం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రారంభించడం, అభివృద్ధి పనులను పరిశీలించడం, అధికారులతో సమీక్షలు నిర్వహించడం ద్వారా జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సదరం శిబిరం, యూడీఐడీ భవనం, ఆక్సిజన్ ప్లాంట్‌తో పాటు ఆర్థో, గైనకాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టికి చెందిన నాలుగు ఆధునిక ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. అనంతరం రోగులను పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా సేవలు అందించాలని, త్వరలో డయాలసిస్ కేంద్రం, మెడికల్, నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం వద్ద రూ. 61.99 కోట్లతో ప్రసాద్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జవహర్‌నగర్‌లో రూ. 2.30 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలను ప్రారంభించిన మంత్రి, విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య అవసరమని, ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని సూచించారు. తాడ్వాయి మండలం మేడారంలో ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సమ్మక్క--సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఏటూరునాగారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలే అమృతమని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం సీహెచ్‌సీ ఆసుపత్రిలో వైద్య సేవలు, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. మరో కార్యక్రమంలో విద్యుత్ ప్రమాదాల్లో పశువులు కోల్పోయిన బాధితులకు టీజీఎన్‌పీడీసీఎల్ తరఫున ఒక్కొక్కరికి రూ. 40 వేల చొప్పున నష్టపరిహార చెక్కులను మంత్రి అందజేశారు. మంత్రి పర్యటనలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

**నినాదం కథనానికి స్పందన..**


నినాదం
నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ పాఠశాల



**నాగర్‌కర్నూల్ ఆగస్టు 04 (నినాదం) :** నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ పాఠశాల. వంటగది లేక ఆరుబయటే మధ్యాహ్న భోజన తయారీ. అనే శీర్షికతో జూలై 30న నినాదం దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికారులు స్పందించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరు యూనిట్లతో కిచెన్ హాల్ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ కిషన్ హాలుకు 10 లక్షల నిధులు కేటాయించి దాదాపు 40 రోజులు గడుస్తున్న జీఎస్టీ రెండు లక్షలు పోను మిగిలిన 8 లక్షలతో కిచెన్ హాల్ నిర్మించడం సాధ్యం కాదంటూ నిర్మాణం పనులు ప్రారంభించకపోవడంతో వర్షానికి గాలికి ఎన్నో కష్టాలు పడుతూ ఆరుబయతే మధ్యాహ్న భోజనం తయారీ చేసేవారు. నినాదం దినపత్రికలో వచ్చిన వార్త కథనంతో స్పందించిన అధికారులు కిచెన్ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వంట మనుషులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్త ప్రచురితమైన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై నినాదం దినపత్రిక కు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు నిలవాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ ఆగస్టు 4 (నినాదం):** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం నూతన విషయాలను సమాజానికి చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ గండిపేట మండల నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాము యాదవ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... గండిపేట మండల పరిధిలో వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు తమ శాయశక్తులా కృషి చేస్తున్నారని తెలిపారు. త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల తీవ్రత పెరుగుతోందని, వీటిని వేగంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రభుత్వ పరంగా రావలసిన ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు పరిపూర్ణ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఈ. రాజేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి. సత్యం గౌడ్, గోపాల్, ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి పి. నర్సింలు, సంయుక్త కార్యదర్శులు ప్రభాకర్, శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు విజయ్ కుమార్, రామకృష్ణ, అలాగే కార్యవర్గ సభ్యులు శ్యామ్ కుమార్, విజయ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# భూభారతి ఆపరేటర్ల నిరసనతో నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు

**15 నెలలుగా వేతనాలు లేవంటూ ఆందోళన..**
**రైతులు, ప్రజలకు ఇబ్బందులు**





**కోదాడ,ఆగస్టు 4(నినాదం):** భూభారతి ఒప్పంద ఉద్యోగులు 15 నెలల పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆందోళనకు దిగడంతో అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా స్తంభించాయి. దీంతో భూముల క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాల కోసం వచ్చిన రైతులు, సామాన్య ప్రజలు గంటల తరబడి వేచి ఉండి నిరాశతో వెనుదిరిగారు. భూభారతి ఆపరేటర్ల యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఆపరేటర్లు, రాష్ట్రవ్యాప్తంగా 636 మంది ఉద్యోగుల్లో 290 మందిని తగ్గించే నిర్ణయంతో ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 2025 నుంచి జూలై 2026 వరకు 15 నెలలుగా వేతనాలు అందక కుటుంబాల పోషణ, ఇంటి అద్దెలు, బ్యాంకు ఈఎంఐలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. 2026-27 బడ్జెట్‌లో నిధులు ఉన్నప్పటికీ రెన్యూవల్ ఉత్తర్వులు జారీ చేయలేదని, పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేయకపోవడంతో వేతనాలు కూడా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు..

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



**పటాన్చెరు, ఆగస్టు4 (నినాదం) :** రానున్న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.

NINADAM CINEMA




# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

**నిరంతరాయంగా షూటింగ్ కోసం ప్లాన్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి-లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ. 700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది

**రకుల్**



మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచనలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.

# డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం



తక్షణం తొలగించకపోతే చర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కరుప్పు విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు

**జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య**



ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలా మంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.

# సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

**మంచి సినిమా నిర్మించాలన్నదే లక్ష్యం**



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787